## బిఆర్ఎస్ పార్టీని ఓడించి కెసిఆర్‌ను ఫాంహౌస్‌కు పంపుదాం

కర్నాటక ఉప ముఖ్యమంత్రి డికె.శివకుమార్



13లో...


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 11, నవంబర్ 2023 | 16 పేజీలు


# ముగిసిన నామినేషన్ల పర్వం

- ఉమ్మడి నల్గొండ జిల్లాలో 445 అభ్యర్థులకు 725 నామినేషన్లు దాఖలు
- నల్గొండ 231 మంది అభ్యర్థులకు 367 నామినేషన్లు
- సూర్యపేట 154 మంది అభ్యర్థులకు 265 నామినేషన్లు
- యాద్రాద్రి భువనగిరి 60 మంది అభ్యర్థులకు 93 నామినేషన్లు
- వివరాలు వెల్లడించిన ఎన్నికల అధికారులు



ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ : తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో నల్లగొండ జిల్లాలో ఉన్నటువంటి నియోజకవర్గాలలో నామినేషన్ల పర్వం ముగిసింది. జిల్లాలోని నియోజకవర్గాలకు ఈ నెల 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఉమ్మడి జిల్లాలో 445 మంది అభ్యర్థులకు 725 నామినేషన్లు దాఖలు చేశారు.

వివరాలు 2 పేజీలో...

# యాదాద్రి కలెక్టరేట్‌లో కలకలం

ఏఈఓపై మహిళా ఏవో కత్తితో దాడి



భువనగిరి ప్రభాతవార్త : యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం కత్తితో దాడి కలకలం రేకెత్తించింది. వ్యవసాయ శాఖలో పనిచేసే, ఏఈఓల మధ్య ఘర్షణ చెలరేగాయి కత్తితో దాడి చేసుకున్నారు. ఏఈఓ మనోజ్ గత మూడు నెలల క్రితం వరకు యాదగిరిగుట్ట వ్యవసాయ శాఖ కార్యాలయంలో డిప్యూటేషన్‌పై ఏఈఓగా పనిచేస్తున్నారు.

2వ పేజీలో...

## త్రిముఖ పోటీతో మునుగోడు

# రసవత్తరం




- గెలుపే లక్ష్యంగా రాజగోపాల్‌రెడ్డి
- హ్యాట్రిక్ విజయం కోసం కూసుకుంట్ల
- రాజగోపాల్‌రెడ్డిని ఓడించే ప్రయత్నంలో చలమల్ల
- పోటా పోటీగా ఇరు పార్టీల్లో చేరికలు



మునుగోడు నవంబర్ 10 ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా నల్లగొండ జిల్లాలోని మునుగోడు నియోజకవర్గం పేరు గాంచింది. 2022 ఉప ఎన్నికల్లో దేశంలోనే చర్చనీయాంశంగా మునుగోడు మారింది. ప్రధాన పార్టీలైన బిజెపి, కాంగ్రెస్, బిఎస్పీ, బిఆర్ఎస్ పార్టీల అధినాయకులను సైతం మునుగోడుకు రప్పించిన ఘనత మునుగోడు రాజకీయానికి ఉంది. అటువంటి మునుగోడు నియోజకవర్గంలోని ఎమ్మెల్యే అభ్యర్థులుగా బిజెపి పార్టీనుండి చలమల్ల కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నుండి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, బిఎస్పీ పార్టీ నుండి ఆందోజు శంకరాచారి, డీఎస్పీ పార్టీ నుంచి ఏర్పుల గాలయ్య నామినేషన్ దాఖలు చేశారు.

2లో...

# తగ్గిన వరి దిగుబడి

వాతావరణంలో మార్పే కారణం అంటున్న రైతులు



నడిగూడెం, నవంబర్ 10 ప్రభాతవార్త : రైతులు వానకాలం వరిపంటపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అదునులో వరినాట్లు వేసి ఆశించిన దిగుబడి పొందవచ్చని అనుకున్నారు. ఒక్కసారిగా వాతావరణంలో మార్పు రావడం ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక పోవడం సాగర్ ఎడమ కాలువ నీరు కూడా అనుకున్న సమయంలో విడుదల చేయకపోవడం రైతులను తీవ్రంగా నష్టపర్చింది.

2లో...

# త్రిముఖ పోటీతో మునుగోడు రసవత్తరం

మొదటి పేజీ తరువాయి

నేడు కాంగ్రెస్ పార్టీ నుండి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఎమ్మెల్యే అభ ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థుల మధ్యనే హోరాహోరీ ప్రచారం మొదలు పెట్టారు. ఇరు పార్టీలలో పోటా పోటీగా చేరికలు కొనసాగుతున్నాయి. నేడు త్రిముఖ పోటీతో మునుగోడు రసవత్తరంగా మారింది. 1967లో మునుగోడు నియోజకవర్గం ఏర్పాటైంది. నాటి నుండి దివంగత పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి నాయకత్వంలో మునుగోడు కాంగ్రెస్ కంచుకోటగా మారింది. కాంగ్రెస్, కమ్యూనిస్టుల పార్టీల పొత్తుతో కమ్యూనిస్టులు ఏలిన ప్రాంతంగా పేరు గాంచింది. నల్లగొండ జిల్లా మునుగోడులో తెలంగాణ రాష్ట్ర సాధనకు ఉద్యమాలతో పురుడు పోసుకుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్ట మొదటిసారిగా 2014లో బిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, స్వతంత్ర అభ్యర్థి పాల్వాయి స్రవంతిరెడ్డిపై 38వేల 55 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిపై ఘన విజయం సాదించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ కుటుంబం చేతిలో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం బందీ అయిందని కెసిఆర్‌ను గద్దె దింపాలని లక్ష్యంతో 2022 నుండి ఆగస్టు 2న కాంగ్రెస్ పార్టీకి, మునుగోడు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి అమిత్‌షా సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నవంబర్ 3న ఉపఎన్నిక నిర్వహించారు. ఈ ఉప ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిపై 10వేల 309 ఓట్ల మెజార్టీతో బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపొందారు. ఈ ఎన్నికల్లో రాజగోపాల్‌రెడ్డికి 86వేల 697ఓట్లు వచ్చాయి. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పరిచయమైన నారాయణపురం మండలానికి చెందిన చలమల్ల కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీకి ఊపిరి పోసి పునర్ వైభవం తీసుకొచ్చారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు దీటుగా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు నిర్వహించుకుంటూ వచ్చారు. తెలంగాణలో కెసిఆర్ కుటుంబాన్ని గద్దె దింపాలంటే బిజెపి పార్టీతో సాధ్యం కాదని నేటి అసెంబ్లీ ఎన్నికల్లో రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ గూటికి చేరారు. రాజగోపాల్‌రెడ్డి ఓటమి లక్ష్యంగా పెట్టుకొని చలమల్ల కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి బిజెపి పార్టీలో చేరారు. ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకుంటూ నియోజకవర్గాన్ని కలియ తిరుగుతున్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీల పొత్తుతో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా నియోజకవర్గంలో పావులు కదుపుతున్నారు. ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి అవసరం ఉన్నచోట నిధులు మంజూరు చేయించుకొని అభివృద్ధి చేశానని మరొకసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానంటూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి హాట్రిక్ విజయం కోసం ప్రయత్నం చేస్తున్నారు. ఏదేమైనా మునుగోడు ప్రజలు ఎవరికి పట్టం కట్టనున్నారో వేచి చూడాల్సిందే.

### 1967 నుంచి నేటి వరకు ఎమ్మెల్యేలుగా గెలుపొందిన వారి వివరాలు....

1. 1967 – పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ
2. 1972 – పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ
3. 1978 – పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ
4. 1983 – పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ
5. 1985 – ఉజ్జిని నారాయణరావు, కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)
6. 1989 – ఉజ్జిని నారాయణరావు, కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)
7. 1994 – ఉజ్జిని నారాయణరావు, కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)
8. 1999– పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ
9. 2004 – పల్లా వెంకటరెడ్డి, కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ)
10. 2009 – ఉజ్జిని యాదగిరిరావు, కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ)
11. 2014– కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ
12. 2018– కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ
13. 2022– ఉప ఎన్నిక కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ

### మునుగోడు నియోజకవర్గంలోని జనాభా..

మొత్తం జనాభా 2 లక్షల 48వేల 483 మంది, అందులో పురుషులు 1,24,475 మంది స్త్రీలు 1,24,003, ట్రాన్స్‌జెండర్స్ 05 మంది ఉన్నారు.

# ముగిసిన నామినేషన్ల పర్వం

మొదటి పేజీ తరువాయి

నల్లగొండ నియోజకవర్గం నుండి 56 మంది అభ్యర్థులు 74 సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. జిల్లాలోని నాగార్జునసాగర్ నియోజకవర్గం నుండి 28మంది అభ్యర్థులు 57 సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో 45 మంది అభ్యర్థులు 79 సెట్ల నామినేషన్లను మునుగోడు నియోజకవర్గంలో 51 మంది అభ్యర్థులు 90సెట్ల నామినేషన్లు, దేవరకొండ నియోజకవర్గంలో 18 మంది అభ్యర్థులు 34 సెట్ల నామినేషన్లు దాఖలైనట్లు ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు తెలిపారు. భువనగిరి నియోజకవర్గం నుండి 29 మంది అభ్యర్థులు 44 సెట్ల నామినేషన్ దాఖలు చేయగా, ఆలేరు నియోజకవర్గం నుండి 31 మంది అభ్యర్థులు 49 నామినేషన్ సెట్లను, నకిరేకల్ నియోజకవర్గం నుండి 33 మంది అభ్యర్థులు 33 సెట్ల నామినేషన్లను దాఖలు చేసినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లాలో నాలుగు నియోజకవర్గాలలో నామినేషన్ల పర్వం ముగిసింది. సూర్యాపేట నియోజకవర్గం నుండి 35 మంది అభ్యర్థులు 45 సెట్ల నామినేషన్లను దాఖలు చేయగా, కోదాడ నుండి 26 మంది అభ్యర్థులు 27 సెట్ల నామినేషన్లను, హుజూర్ నగర్ నియోజకవర్గం నుండి 32 మంది అభ్యర్థులు 45 సెట్ల నామినేషన్‌లను, తుంగతుర్తి నుండి 20 మంది అభ్యర్థులు 21 సెట్ల నామినేషన్‌లను దాఖలు చేసినట్లు అధికారులు తెలిపారు.




# తగ్గిన వరి దిగుబడి

మొదటి పేజీ తరువాయి

వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి వరిసాగు చేశారు. ప్రధానంగా వ్యవసాయ బోర్లు, బావుల కింద సకాలంలో వానకాలం వరిసాగు చేసినప్పటికి వర్షాలు లేక పంటదిగుబడి తగ్గడంతో పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదు రైతులు వాపోయారు. గ్రామాల్లో పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదు. దీంతో రైతులు మధ్య దళారులను ఆశిస్తున్నారు. గిట్టుబాటు ధర కూడా లభించడం లేదని వాపోతున్నారు. ఎకరానికి రూ. 25వేల నుంచి రూ.30వేల పెట్టుబడి పెట్టారు. 40బస్తాల వరకు దిగుబడి వస్తుందని ఆశించగా కేవలం 30బస్తాలు మాత్రమే దిగుబడి రావడంతో అందోళన చెందుతున్నారు. ఒకవైపు తెగుళ్ల నివారణకు మరోవైపు వ్యవసాయ బోర్లు నిరి ్మంచుకునేందుకు రైతులు ఎంతో ఖర్చు చేశారు. పెట్టుబడి పెరిగిందే తప్ప అనుకున్న దిగుబడి మాత్రం రాలేదు. వర్షాలు లేక ఎక్కువ శాతం మంది రైతులు బోర్లు, బావులు నిరి ్మంచుకుని వరిసాగు చేసి వానకాలం సాగు గట్టెక్కించారు. అయినప్పటికి దిగుబడి పెరగక పోవడంతో ప్రయోజనం లేకుండా పోయిందని వాపోతున్నారు. ఏది ఏమైనప్పటికి ఈ వానకాలం సాగు రైతులకు కలిసి రాలేదు. వ్యవసాయాధికారుల సూచనలు పాటించి తెగుళ్ల నివారణకు చర్యలు తీసుకున్నప్పటికి అదుపులోకి రాకపోవడంతో పంటదిగుబడి తగ్గి రైతులు నష్టపోయారు. 2–3రోజులుగా అకాల వర్షాలు అక్కడక్కడ కురుస్తుండటంతో వరిపైర్లు నేలకు ఒరగడం కళ్లాలో ధాన్యం తడుస్తుంది. దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఏది ఏమైనప్పటికి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని పలు రాజకీయ పక్షాల నాయకులు కోరుతున్నారు.

# యాదాద్రి కలెక్టరేట్‌లో కలకలం





మొదటి పేజీ తరువాయి

మూడు నెలల నుంచి అతను సెలవుపై వెళ్లిపోయాడు. ఈ క్రమంలో మనోజ్ శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా వ్యవసాయ శాఖలో జరిగే సమాశానికి హాజరయ్యారు. ఈ సమావేశానికి ఆత్మకూరు మండల వ్యవసాయ శాఖ ఏవోగా పని చేస్తున్న శిల్పా హాజరయ్యారు. ఇద్దరు ఒకరి నొకరు చూసుకుని ఒకరిపై ఒకరు వాగ్వాదం చేసుకున్నారు. ఇద్దరి మధ్య మాట మాట పెరిగి ఘర్షణ జరగడంతో మనోజ్ శిల్పపై కత్తితో దాడి చేయ బోయాడు. దాడిని తప్పించుకొని అదే కత్తిఓ మనోజ్ పైన శిల్పా దాడి చేసింది. ఈ దాడిలో మనోజ్ వీపుపై, మెడపై, చేతి వేలుపై కత్తిపోట్లు పడ్డాయి. గాయ పడ్డ మనోజ్ వైద్యం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# జిల్లాలో (138) నామినేషన్లు స్వీకరణ

## 10వ తేదీతో ముగిసిన నామినేషన్ ప్రక్రియ

## కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, ఎస్. వెంకట్రావ్

శాసనసభ ఎన్నికలకు సంబంధించి శుక్రవారం చివరి రోజు జిల్లా వ్యాప్తంగా (138) నామినేషన్లు దాఖలయ్యాయని కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ తెలిపారు. దాఖలైన నామినేషన్లను వివరాలను కలెక్టర్ వెల్లడించారు. సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 35 మంది అభ్యర్థులు 45 నామినేషన్లు దాఖలు చేసారని అలాగే కోదాడ నియోజక వర్గం నుండి 26 మంది 27 నామినేషన్లు వేశారని తెలిపారు. హుజూర్ నగర్ నియోజకవర్గం 32 మంది అభ్యర్థులు 45 నామినేషన్లు దాఖలు చేసారని తెలిపారు. అలాగే తుంగతుర్తి నియోజకవర్గం నుండి 20 మంది అభ్యర్థులు 21 నామినేషన్లు వేశారని మొత్తం జిల్లాలో 113 మంది అభ్యర్థులు 138 నామినేషన్లు సమర్పించారని జిల్లాలో నామినేషన్



ప్రక్రియ 10 వ తేదీతో ముగిసిందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన నామినేషన్ల ప్రక్రియ



**హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 10 ప్రభాతవార్త :** హుజూర్‌నగర్ నియోజకవర్గానికి సంబంధించి అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఈనెల 8నుంచి నామినేషన్ పత్రాలు దాఖలు ప్రక్రియ ప్రారంభం కాగా శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు ముగిసింది. మొత్తం 40 మంది అభ ్యర్థులు, 70 సెట్లు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నుండి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నుండి శానంపూడి సైదిరెడ్డి, బిజెపి నుండి చల్లా శ్రీలతారెడ్డి, ఇండియన్ ఫార్వర్డ్ బ్లాక్ నుండి పిలుట్ల రఘు, బిఎస్పీ పార్టీ నుండి రాపోలు నవీన్, సిపిఐ (ఎం) నుండి మల్లు లక్ష్మితోపాటు పలువురు ఇతర పార్టీల తరపున, కొందరు ఇండిపెండెంట్ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు.

# రాజకీయ పార్టీలన్నీ దివ్యాంగులకు క్షమాపణ చెప్పాలి

## రాష్ట్ర అధ్యక్షులు తలారి శంకర్

**హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 10:**

తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో దివ్యాంగులకు సీట్లు కేటాయించనందుకు రాజకీయ పార్టీలన్నీ దివ్యాంగులకు క్షమాపణ చెప్పి దివ్యాంగు లను ఓట్లు అడగాలని దివ్యాంగుల యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు తలారి శంకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం హాలియాలో నిర్వహించిన సంఘం సాగర్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్త సమావేశంలో మాట్లాడుతూ 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో దివ్యాంగులను కేవలం ఫించన్‌కు పరిమితం చేసి రాజకీయ పార్టీలు ఓట్లు దండుకున్నాయని, రాజకీయ పార్టీలన్నీ జెండాలు మోయడానికి దివ్యాంగులను ఉప యోగించుకున్నారు తప్ప దివ్యాంగులకు ఆయా రాజకీయ పార్టీలు చేసిందేమీ లేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో దివ్యాంగులకు ఏ ఒక్క పార్టీ కూడా సీట్లను కేటాయించకపోవడం అన్యాయమన్నారు. వచ్చే ఎన్నికల్లో సీట్లను ఇవ్వకుండా మోసం చేసే పార్టీలను ఓడిస్తామని హెచ్చరించారు. దివ్యాంగుల హక్కుల సాధనకై త్వరలో దివ్యాంగుల యువజన సంఘం పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తుందని, పోరాటంలో దివ్యాంగులంతా భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో యువజన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి బాలకృష్ణ, నియోజకవర్గ అధ్యక్షులు కృష్ణ, అరు మండలాల నాయకులు ఖాసీం, సిద్దావలి, సైదులు, బ్రహ్మం, నాగరాజు, లక్ష్మి, వాలి, ఎల్లమ్మ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దీపావళి వేడుకలు

**హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 10:**

హాలియా మున్సిపాలిటీలోని కృష్ణవేణి పాఠశాలలో దీపావళి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, సత్యభామ, నరకాసుడు వేషాధారణలో పలువురిని అలరించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ నిమ్మల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి జరుపుకుంటారన్నారు. తక్కువగా బాణసంచా కాల్చి పర్యావరణ్ణా కాపాడాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**టైం పాఠశాలలో:** హాలియాలోని టైం పాఠశాలలో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల డైరెక్టర్ మందా నరేందర్‌రెడ్డి దీపావళి ప్రత్యేకతను వివరించి స్వీట్ బాక్సులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కత్తి కోటిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**పేరూరు పాఠశాలలో:** అనుముల మండలం పేరూరు గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సాయంత్రం విద్యార్థులతో సంప్రదాయ పద్ధతిలో దీపావళి పండుగను ఘణంగా నిర్వహించారు. ఈసందర్భంగా అంగ్ల భాషలో దీపావళి పండుగ వచ్చేలా అట్టముక్కల సహాయంతో సంబురాలను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాయిశ్రీ, సహోపాధ్యాయురాలు బొమ్మరబోయిన స్వర్ణలత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు అకాంక్ష విద్యార్థి ఎంపిక

**హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 10:**

ఈనెల 10,11,12 తేదీలలో సిద్దిపేట జిల్లాలో జరిగే అండర్-19 రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు హాలియా మున్సి పాలిటీలోని అకాంక్ష హైస్కూల్ విద్యార్థి ఆర్. సునీల్ పదవ తరగతి ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు అవుల చంద్రశేఖర్ తెలిపారు. ఈసందర్భంగా ప్రతిభ కనబరిచి ఎంపికైన విద్యార్థిని కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్‌రావు, డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు, ఉపాధ్యాయులు అభినందించారు.



# కాలుష్య రహిత దీపావళిని జరుపుకోవాలి : మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి

**చౌటుప్పల్, నవంబర్ 10 ప్రభాతవార్త**



చౌటుప్పల్ పురపాలక సంఘం కార్యాలయంలో శుక్రవారం స్వచ్ఛా సర్వేక్షన్-2023లో భాగంగా స్వచ్ఛా దీపావళి- శుభ దీపావళి కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని మహిళా మండలి, సంఘబంధం సభ్యులకు, కార్యాలయ సిబ్బందికి, పారిశుధ్య సిబ్బందికి దీపావళి పండుగను సహజంగా స్థానిక ఉత్పత్తులను వినియోగించుకుని, కాలుష్య రహితంగా జరుపుకోవాల్సిన అంశాలపై మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి వివరించారు. క్లీన్ అండ్ గ్రీన్ దీపావళిని జరుపుకోవాలని పిలుపునిచ్చారు. వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యరకమంలో మేనేజర్ రవీందర్, ఇంచార్జీ సానిటరీ ఇన స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, రేణుకుమార్, టిఎంసి కవిత, వార్డు ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

# నామినేషన్ దాఖలు చేసిన రాజగోపాల్‌రెడ్డి

**చండూరు,10నవంబర్,ప్రభాతవార్త:**



కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యంతో కలిసి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, నాంపల్లి మాజీ వైస్ ఎంపిపి పూల వెంకటయ్య, నాంపల్లి జెడ్పీటిసి ఏవి రెడ్డిలు ఉన్నారు.

# సర్వసభ్య సమావేశం వాయిదా

**మర్రిగూడ,10నవంబర్,ప్రభాతవార్త:**



మర్రిగూడ మండల సర్వ సభ్య సమావేశం వాయిదాపడింది.ఈ నెల 9న జరగవలసిన సమావేశం కోరం లేకపోవడంతో 10కి వాయిదా వేశారు. కాగా శుక్ర వారం సైతం ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి ఒక్కరే హాజరు అయ్యారు. అదేవిదంగా సభ్యులందరూ గైర్హాజరు కావడంవల్ల కోరం లేక తిరిగి సభ నిరవధికంగా వాయిదా వేసినట్లు సూపరిండెంట్ సయ్యద్ యాకూబ్ తెలిపారు.

# బైక్‌ను ఢీకొట్టిన కారు

## - బాలుడు, తల్లి మృతి, తండ్రికి తీవ్ర గాయాలు

**హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 10:**





బైక్‌పై వెళ్తున్న దంపతులను ఎదురుగా వస్తున్న కారు ఢీకొని ఏడాదిన్నర బాలుడు, తల్లి మృతి చెందగా, తండ్రికి తీవ్ర గాయాలైన సంఘటన అనుముల మండలం పంగవానికుంట గ్రామ శివారులో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా మునగబాయిగూడెం గ్రామానికి చెందిన గుండెబోయిన మహేష్, భార్య శైలజ(23), బాలుడు సందీప్(ఏడాదిన్నర) అనుముల మండలంలోని పంగవానికుంట గ్రామంలో గల తన అత్తగారింటికి వచ్చారు. తిరిగి రాత్రి 7 గంటల సమయంలో బైక్ మీద తమ స్వగ్రామానికి వెళ్తుండగా గ్రామ శివారులోకి రాగానే హాలియా నుంచి సాగర్ వైపు వెళ్తున్న కారు ఎదురుగా వచ్చి బైక్‌ను ఢీకొట్టింది. ప్రమాదంలో బాలుడు గుండెబోయిన సందీప్ అక్కడికక్కడే మృతి చెందగా గాయపడిన మహేష్, శైలజను చికిత్స నిమిత్తం స్థానికులు సాగర్ కమలా నెహ్రు అస్పత్రికి తరలించగా శైలజ చికిత్స పొందుతూ మృతి చెందింది. హాలియా ఎస్.ఐ. శోభన్‌బాబు కేసు నమోదు చేసుతొని దర్యాప్తు చేస్తున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నాంపల్లి,10నవంబర్,ప్రభాతవార్త:**



నాంపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నాంపల్లి మండల సమైక్య అధ్యక్షురాలు , శ్రీనిధి రాష్ట్ర అధ్యక్షురాలు జి.ఇందిర శుక్రవారం ప్రారంభించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు 2203 ,కామన్ గ్రేడ్‌కు 2183 ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించిందని తెలిపారు. రైతులు కల్లాలోనే ధాన్యాన్ని ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అన్నారు. మట్టిపెల్లలు,తాలు లేకుండా చూసుకోవాలని,తేమ 17శాతంలోపు ఉన్న ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని అన్నారు. రైతులు సీరియల్ ప్రకారంవారి పట్టా పాస్ పుస్తకం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల ఎపిఎం సత్యనారాయణ ,సింగిల్ విండో డైరెక్టర్ సత్యం సిసి నాగమణి, సత్యం, సావిత్రి, శ్రీశైలం, కమిటి మెంబర్స్ యాదమ్మ, భవాని, చంద్రకళ, ముత్తమ్మ, రైతులు, తదితరులు పాల్గొన్నారు

## బాలు నాయక్ నామినేషన్‌కు తరలివెళ్లిన నాయకులు

చింతపల్లి ప్రభాతవార్త:



దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ శుక్రవారం దేవరకొండ ఆర్‌డిఓ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేస్తుండగా చింతపల్లి మండలం కేంద్రం నుండి సర్పంచ్ ముచ్చర్ల గిరి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీలతో బాణ సంచా కాలుస్తూ బాలు నాయక్ గెలుపును కాంక్షిస్తూ దేవరకొండకు బయలుదేరి వెళ్లారు. అదేవిధంగా చింతపల్లి మండలంలోని 34 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. బాలు నాయక్ వీర అభిమాని పానుగంటి రాము వినూత్నంగా ప్రచారంలో పాల్గొని, తన అభిమానాన్ని చాటుకొన్నాడు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, కుర్మేడు సర్పంచ్ రాటకొండ రుద్రమ దేవి నరేంద్ర ప్రసాద్, తీదేడు సర్పంచ్ కాయితీ జీతేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, ఎంపీపీ భవాని పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఎన్నికల సిబ్బంది దరఖాస్తు చేసుకోవాలి

కోదాడ రూరల్ ప్రభాతవార్త:



ఎన్నికల విధులు పారదర్శకంగా బాధ్యతాయుతంగా నిర్వహించాలని కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు. శుక్రవారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో కోదడ అనంతగిరి మడంలాల ఓపిఓలకు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల నియమావళి పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన పొందాలన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉన్నత అధికారులు తీసుకునే శాఖ పరమైన చర్యలకు గురవుతారన్నారు. ఎన్నికల విధులు కేటాయిండబడిన సిబ్బంది ఫామ్ 12ద్వారా పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మారిన నిబంధనల ప్రకారం రెండవ శిక్షణలో కేటాయించబడిన శిక్షణ కేంద్రం వద్ద పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్లు డి వెంకటేశ్వర్లు, పి శ్రీనివాస్‌రెడ్డి, ఎండి హామీద్, చందా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి మండల ఎస్టీయూ అధ్యక్షుడుగా సాదె సురేష్

-ఏక గ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షులు బంధం వెంకటేశ్వర్లు తెలియజేశారు.

అనంతగిరి ప్రభాతవార్త:



శుక్రవారం కోదాడలో జరిగిన ఎస్‌టియూ అనంతగిరి మండల కార్యవర్గ సమావేశంలో మండల ఎస్టీయూ అధ్యక్షులగా సాదే సురేష్, ప్రధాన కార్యదర్శిగా వాసంశెట్టి నాగేశ్వరరావు, జిల్లా కౌన్సిలర్‌గా బి వెంకటేశ్వర్లు, ఆర్థిక కార్యదర్శిగా ఆర్ శ్రీనివాస్‌రావు, ఎన్నికైనట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి నాగేశ్వరరావు, ఆర్‌సిరెడ్డి, బి శ్రీనివాసరావు, ఉపేందర్, ఎం శ్రీను, చందులాల్, భద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి, నాగార్జున మొదలైనవారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎనికైన మండల అధ్యక్షులు సాదె సురేష్ మాట్లాడుతూ..మడంలంలో ఎస్‌టియు బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు.

## ముగిసిన నామినేషన్‌ల పర్వం

చండూరు,10నవంబర్,ప్రభాతవార్త:

ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల స్వీరణలో భాగంగా చివరి రోజైన శుక్రవారం 31మంది అభ్యర్థులు 42సెట్ల నామినేషన్‌లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె. దామోదర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరుపున కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, బిజెపి అభ్యర్థిగా చల్లమల కృష్ణారెడ్డి,సిపిఎం దోనూరి నర్సిరెడ్డి,డిఎస్‌పి ఏర్పుల గాలయ్య, నామినేషన్ పత్రాలను దాఖలు చేయగా, స్వతంత్ర అభ్యర్థులుగా కట్ట ప్రభాకర్‌రెడ్డి,గాలంక విజయ్ కుమార్ , మరి రామస్వామి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అవ్వారు వేణు కుమార్,మెగావత్ గణేష్, నూనె సురేష్, దేపావత్ పరశురాం, బొల్లపల్లి నరేష్, కోరె యాదయ్య, చేరుక శివకుమార్, అచ్చెన శ్రీనివాస్, కరెంటోతు చందర్, బొలుగురి కిరణ్, వంగాల వెంకట్‌రెడ్డి, మొద్దు కుమార్, కిన్నెర యాదయ్య, నరసింహగిరి, మల్లేష్,ఊదరి , సిలువేరు మల్లయ్య, నర్రి స్వామి, జింకల కృష్ణ, కంభంపాటి సత్యనారాయణ ,రాపోలు నరేందర్, కొత్త వెంకటయ్య, భీమనపల్లాఇ వెంకటరమణ, అంతి శ్రీనయన, తదితరులు నామినేషన్ సమర్పించారు. కాగా ఇప్పటివరకు 51 మంది అభ్యర్థులు 90నామినేషన్‌లు సమర్పించినట్లు ఆయన తెలిపారు.

## బాలు నాయక్ నామినేషన్

....తరలివచ్చిన కాంగ్రెస్ దండు

దేవరకొండ ,10నవంబర్,ప్రభాతవార్త:



అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల దాఖలు పర్వ ముగిసింది. చివరిరోజైన శుక్రవారం దేవరకొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నూనావత్ బాలునాయక్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా భారీగా జనంతో ర్యాలీగా విచ్చేసి నామినేషన్ వేశారు. దీంతో దేవరకొండ పట్టణమంతా జన సంద్రంగా మారింది.బాలునాయక్ వెంట మాజి సీఎల్పీనేత కుందూరు జానారెడ్డి, సిపిఐ రాష్ట్ర కమిటి కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులతో పాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలి వచ్చారు.

## 3వ సెట్ నామినేషన్ దాఖలు చేసిన చల్మెడ

వేములవాడ, ప్రభాతవార్త.




బిఆర్‌ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు శుక్రవారం తన 3వ సెట్ నామినేషన్ దాఖలు చేశారు. బిఆర్‌ఎస్ పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షుడు గడీల గంగాప్రసాద్, మజీద్ కమిటీ అధ్యక్షులు బషీర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు దప్పుల అశోక్, గడ్డం హనుమండ్లుతో కలిసి వెళ్లిన చల్మెడ వేములవాడ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి మధుసూదన్‌కు నామినేషన్ పత్రాలు అందజేశారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలుగా పద్మ

చందుర్తి, ప్రభాతవార్త.

రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలుగా చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన ముస్కు పద్మను నియమిస్తూ జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కాముని వనిత శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ముస్కు పద్మ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా, ఎంపిటిసిగా పని చేశారు. పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలుగా నియమించారు. ఈ సందర్భంగా పద్మను డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్, జడ్పీటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపటి రామస్వామి తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కూడా పని చేస్తానని అన్నారు.




## ఎస్‌టియు మండల కార్యవర్గ ఎన్నిక

నడిగూడెం, నవంబర్ 10 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన నడిగూడెంలో శుక్రవారం ఎస్‌టియు ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. జిల్లా ఎస్‌టియు అధ్యక్షులు బంధం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తామన్నారు. గతంలో పోరాటాలు నిర్వహించి ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చామన్నారు. నూతన ఎస్‌టియు మండలాధ్యక్షుడిగా బి.భద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.వెంకట్‌రెడ్డి, జిల్లా కౌన్సిలర్ భూక్యా చందులాల్, ఆర్థిక కార్యదర్శి పాయాల నాగార్జున, గౌరవాధ్యక్షులుగా శోభన్‌బాబు, అదనపు ప్రధాన కార్యదరి ్శగా వెంకటాచారిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కార్యవర్గం హామీ ఇచ్చింది.

## నేలకు ఒరిగిన వరిపైర్లు


నడిగూడెం, నవంబర్ 10 ప్రభాతవార్త:



మండలంలో కురిసిన అకాల వర్షానికి, గాలులకు మండలంలోని రామాపురం గ్రామంలో పలువురు రైతుల వ్యవసాయ భూముల్లో వరిపైర్లు నేలకు ఒరిగాయి. పంట చేతికి వచ్చే సమయంలో వరిపైర్లు నేలకు ఒరగడంతో రైతులు అందోళన చెందుతున్నారు. కళాల్లో ఆరబోసిన ధాన్యం కూడ తడిసింది. ఈ క్రమంలో రైతులు అప్రమత్తమై తగిన జాగ్రత_లు తీసుకున్నారు. రెండు, మూడు రోజులుగా వాతావరణం చల్లబడటం అకాల వర్షం కురుస్తుండటంతో మండలంలోని రైతులు ధాన్యం తడవకుండా జాగ్రత్తలు చేపట్టారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికి వచ్చే సమయానికి దెబ్బతినడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నామినేషన్ వేసిన బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి

వేలేరు నవంబర్ 10 ప్రభాతవార్త:




స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం టిఆర్‌ఎస్ పార్టీఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి తన నామినేషన్ దాఖలాలు చేశారు. నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలతో భారీ ర్యాలీఆ వెళ్లి రెండు సెట్లు వేశారు. నామినేషన్ ప్రక్రియకు ఎమ్మెల్యే డా.టి రాజయ్య, జనగామ జడ్పీ ఛైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, తాటికాయల సర్పంచ్ పెసరు రమేష్, కడియం కుమారై కావ్య, తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గంలో టిఆర్‌ఎస్ జండా ఎగరడం తథ్యమని, మెజారిటీ కోసం ప్రతి కార్యకర్త పార్టీకి కట్టుబడి కృషి చేయాలని కడియం సూచించారు. నామినేషన్ ప్రక్రియకు నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి మండల గ్రామ నాయకులు అభ్యర్థి కడియం శ్రీహరి నామినేషన్ కు భారీగా తరలి వెళ్లారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపుకు సహకరించండి

**- సిపిఐ నాయకులతో వర్ధన్నపేట కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్ నాగరాజు**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



రాష్ట్రంలో ప్రజావ్యతిరేక బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కాంగ్రెస్ పార్టీ గెలుపునకు సహకరించాలని వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఆర్ నాగరాజు కోరారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయానికి కేఆర్ నాగరాజు విచ్చేసి సిపిఐ ప్రజా సంఘాల నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ గడిచిన పదేళ్ల కాలంలో నిరంకుశ, నియంతృత్వ కేసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అణిచివేతకు, వివక్షతకు గురయ్యారని అన్నారు. ప్రజాధనాన్ని కేసిఆర్ కుటుంబ సభ్యులు దోపిడి చేసి ప్రజల నెత్తిపై లక్షల కోట్ల రూపాయల భారం మోపారని అన్నారు. పేదల తరుపున పోరాడే కమ్యూనిస్టు పార్టీ తనకు సంపూర్ణ సహకారం అందిస్తే తాను నిరంతరం పేదలకు అందుబాటులో ఉంటానని అన్నారు. సిపిఐ రాష్ట్ర కాంట్రోల్ కమీషన్ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య మాట్లాడుతూ కేఆర్ నాగరాజు ఉన్నత విద్యావంతుడని, అధికారిగా ప్రజల కష్ట, సుఖాలు తెలిసిన వ్యక్తి అని ఆయన గెలుపు ప్రజలకు మేలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపునకు సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షత వహించగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నేదునూరి జ్యోతి, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫేసర్ కూరపాటి వెంకట్‌నారాయణ, సమన్వయ కర్త సాయిని నరేందర్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నాయకులు నేదునూరి రాజమౌళి, కొట్టెపాక రవి పాల్గొన్నారు.

# అవినీతికి తావు లేదు మరొకసారి అవకాశం ఇవ్వండి

**-నిత్యం ప్రజల మధ్యలోనే ఉన్నాను**
**-కరోనా సమయంలో సేవలు అందించాను**
**-చావైనా బ్రతుకైనా మీ మధ్యలోనే ఉంటాను**
**-బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి**

దుగ్గొండి, నవంబర్ 10, ప్రభాతవార్త



అవినీతికి తావులేదు మరొకరసారి అవకాశం ఇవ్వాలని నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావి నుండి ముద్దునూరు వరకు బైక్ ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ముందుగా దేవాలయంలో పూజలు చేశారు. ముద్దునూరు గ్రామం నుండి మొదలైన ఎన్నికల ప్రచార ర్యాలీ గుడ్డేల్గు లపల్లి, చంద్రయ్యపల్లి, మల్లంపల్లి, బల్వంత పురం, బొబ్బిరోనిపల్లి, మగ్రిపల్లి, మహ్మదా పురం, నారాయణ తండా, తిమ్మం పేట, చలపర్తి, రేకంపల్లి, తొగ ర్రాయి గ్రామాల మీదుగా కొనసాగింది. ఆయా గ్రామా ల్లో పెద్దికి మహిళలు బతు కమ్మలు, డప్పు చప్పుళ్లతో కోలాటాలతో కార్య కర్తలు స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో అన్ని రంగాల్లో చాలా అభివృద్ధి చేశామన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, ఆరోగ్య ఉపకేంద్రాలు, సమైఖ్య భవనాల్లో మౌళిక వసతులు కల్పించా మన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి ఇప్పటి వరకు అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అవినీతికి తావు లేకుండా ప్రజల సంక్షేమానికి పాటు పడుతా మన్నారు. బడుగు బలహీన వార్గల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి నిరుపేదలకు ఆసరాగా నిలుస్తు న్నామన్నారు. 25 సంవత్స రాలు అధికార పార్టీలో ఉండి నియోజకవర్గంలో ఏమి జరగలేదన్నారు. ఐదు సంవత్స రాలకు ఒక్కసారి కూడా మీ గ్రామాల్లోకి రాలేదన్నారు. ముఖ్య మంత్రి కేసిఆర్ ద్వారానే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని అన్నారు.



రాభోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు అవుతాయన్నారు. ఆరు గ్యారంటీ పథకాలు అమలుకు సాధ్యం కాదన్నారు. మరోసారి తనకు అండగా నిలిచి ఎన్నికల్లో గెలిపిస్తే ఎల్లప్పుడు ప్రజాసేవకుడిగా నర్సంపేటలో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పొన్నం మొగిళి, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, సర్పంచ్‌లు రేవూరి సురేందర్‌రెడ్డి, మోడెం విద్యాసాగర్, శంకేషి శోభ కమలాకర్, కొర్ర మధు, స్వామి, శారదకృష్ణ, తిరుపతిరెడ్డి, మైపాల్‌రెడ్డి, కూస రమేష్ , బండి జగన్నాథం, కొంగర అరుణ రవి, జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రశాంత్, తోటకూరి రాజు, శ్రీనివాస్, పల్లాటి భవాణి కేశవరెడ్డి, మహేందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటింగ్ శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలి

**-కలెక్టర్ సిక్తపట్నాయక్**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



మిషన్ 29 కార్యక్రమంలో భాగంగా అర్బన్‌లో ఓటింగ్ శాతం పెరిగేలా అవసరమైన అన్ని చర్యలు అధికారులు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సీక్తాపట్నాయక్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో మిని కాన్ఫరెన్స్ హాల్‌లో మిషన్ 29 కార్యక్రమం కింద ఓటింగ్ పెంపుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటును ఈ నెల 30వ తేదిన వినియోగించుకొనే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. వంద శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనే సంకల్పంతో గ్రామాలు, అర్బన్‌లో ప్రచారం చేపట్టాలని సూచించారు. పోలింగ్ కేంద్రం వరకు నడవలేని 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దనే ఓటు వేసే విధంగా ఎన్నికల సంఘం ఈ సంవత్సరం ఉద్యోగుల తరహాలోనే వారికి పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించిందని అన్నారు. ఎవరైనా ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ప్రవర్తిస్తే 1950కు కల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, జీఎం ఇండ్రస్ట్రీస్ హరిప్రసాద్, డీపీవో జగదీష్, జిల్లా ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## అర్చరీలో రజక పథకం సాధించిన రామిళ్ల అనయ

కాటారం, నవంబర్ 10, ప్రభాతవార్త



అర్చరీ అండర్–10 విభాగంలో కాటారం మండలకేంద్రానికి చెందిన రామిళ్ల అనయ రజక పథకం సాధించినట్లు తెలిపారు. ఈనెల 7, 8న హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన ఆల్ ఇండియా లెవల్ స్కూల్ ఛాంపియన్ షిఫ్ ఎస్ఎఫ్ఏ స్పోర్ట్స్ ఫర్ ఆల్ వారు నిర్వహించిన అండర్–10అర్చరీ విభాగంలో తెలంగాణ రాష్ట్రం నుండి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాటారం నుండి రామిళ్ల అనయ యు–10అర్చరీ కాంపౌండ్ విభాగంలో రజత పథకం సాధించినట్లు తెలిపారు. కాగా కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంటున్నట్లు తెలిపారు. కోచ్ డి.శ్రీనివాస్ విద్యార్థులను అభినందించారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు అయ్యేలా చేయాలి

దుగ్గొండి, నవంబర్ 10, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్నులు అయ్యేలా చేయాలని డిప్యూటి డీఎఅండ్‌హెచ్‌వో డాక్టర్ ప్రకాష్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, పారితోషికం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వ దావఖానాల్లో నాణ్యమైన వైద్యం అందిస్తుందన్నారు. గ్రామాల్లో ప్రజలకు సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించాలన్నారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్‌రాజ్, భరత్‌కుమార్, పృద్విరాజ్, దుర్గ, హెచ్‌ఈవో సాంబయ్య, సీహెచ్‌వో సలోమిలు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దాస్యం

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



వరంగల్ పశ్చిమ నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దాస్యం వినయ్ భాస్కర్ నామినేషన్ దాఖలు చేస్తున్న నేపథ్యంలో నామినేషన్ పత్రాలను భద్రకాళి అమ్మవారి దగ్గర పెట్టి అమ్మవారి ఆశీస్సులు తీసుకొని తదనంతరం వడ్డెపల్లి గ్రామ దేవతపోచమ్మ తల్లిని దర్ధనం చేసుకొని అనంతరం వారి నివాసంలో తల్లిదండ్రుల చిత్రపటానికి నివాళ్లర్పించి వారి ఆశీస్సులతో నామినేషన్ దాఖలు చేసేందుకై ఆర్డీవో కార్యాలయానికి బయల్దేరారు.

## ముగిసిన నామినేషన్ల పర్వం

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లాలో మూడు నియోజకవర్గాల్లో అసెంబ్లీ ఎన్నికల సంద ర్భంగా ఈనెల 3వ తేదీ నుంచి మొదలైన నామి నేషన్ల స్వీకరణ శుక్ర వారంతో ముగిసింది. ఈసందర్భంగా జనగామ నియోజకవర్గంలో శుక్రవారం 35నామినేషన్లు వేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తెలిపారు. ఈనెల 3వ తేదీ నుంచి ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియలో మొత్తం 57సెట్ల నామినేషన్లను వివిధ పార్టీలకు చెందిన 32మంది అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో శుక్రవారం 25నామినేషన్లు వేయగా, ఈనెల 3వ తేదీనుంచి నేటి వరకు 44సెట్ల నామినేషన్లు దాఖలు చేయగా 28మంది వివిధ పార్టీలకు చెందిన, స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీలో పలువురి చేరిక

ఖానాపురం, నవంబర్ 10, ప్రభాతవార్త

మండలంలోని మున్నూరు కాపు సంఘం మాజీ అధ్యక్షుడు ఉప్పు వెంకటరామనర్సయ్య పార్టీలో చేరగా వారిని కండువా కప్పి ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, క్లస్టర్ బాధ్యులు, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, దేవినేని వేణుకృష్ణ, సొసైటి డైరెక్టర్ నీలం సాంబయ్య, వార్డు సభ్యులు ఉప్పురాజు, పార్టీ నాయకులు నూకల పూర్ణచంద్రరావు, తరాల శ్రీనివాస్, బోడ పూలునాయక్, ఒర్సు రవి తదితరులు పాల్గొన్నారు.



# దాతల దాతృత్వంతో నిరంతరంగా రాగిజావ

## ఆదర్శంగా నిలస్తున్న అంబేద్కర్‌నగర్ పాఠశాల విద్యార్థులకు రాగిజావతో మంచి గుర్తింపు



***కట్టంగూర్, నవంబర్ 10, ప్రభాతవార్త***

మండలకేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌లోని ప్రాథమిక పాఠశాలకు చెందిన చిన్నారి విద్యార్థులకు పాఠశాలలో ఉదయం అల్పాహారంగా రాగిజావను అందజేస్తూ దాతలు తమ దాతృత్వాన్ని చాటుకుని ఆదర్శంగా నిలస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండలకేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న ప్రాథమిక పాఠశాలో మొత్తం విద్యార్థులు నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులే. ఆయా కుటుంబాల వారు నిత్యం కూలీ,నాలి చేస్తేనే పొట్టగడిచేది. అలాంటి తల్లిదండ్రులు తమ పిల్లలను ఉదయం పంపి తాము కూలీలకు పయనమవుతారు. మధ్యాహ్నాం పాఠశాలలో ప్రభుత్వం మధ్యాహ్న భోజనం అందిస్తున్న విషయం విదితమే. దీంతో ఇట్టి పరిస్థితిని గమనించిన ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాయిని ఇందిరాదేవి ఎంతో చొరవతీసుకొని స్వయంగా డబ్బులను సమకూర్చడంతోపాటు దాతల సహకారంతో రాగిజావను విద్యార్థులకు అల్పాహారంగా అందజేస్తూ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తోంది అంబేద్కర్‌నగర్ ప్రాథమిక పాఠశాల. శుక్రవారం ఆ పాఠశాలలో జరిగిన విద్యాకమిటీ సమావేశంలో నవంబర్ మాసానికి రాగిజావను అందించేందుకు స్థానిక గ్రామపంచాయతీలో అవుట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న పంప్ మెకానిక్ అన్నెపర్తి గిరి దంపతులు ముందుకు వచ్చారు. అంబేద్కర్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న అల్పాహారం రాగి జావను చూసి ఎంతోమంది సంతోషం వ్యక్తం చేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులను, దాతలను పెద్దఎత్తున ప్రశంసిస్తూ అబినందిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు నాయిని ఇందిరాదేవి మాట్లాడుతూ తమ పాఠశాలలో ఉదయం అల్పాహారంలో భాగంగా రాగి జావను విద్యార్థుల తల్లి దండ్రులు, సమాజ భాగస్వామ్యంతో అందజేస్తున్నామని, ఇది తమ పాఠశాలకు ఎంతో గుర్తింపును తీసుకువచ్చిందన్నారు. విద్యార్థిని విద్యార్థులకు రాగి జావ అందించడం ద్వారా విద్యార్థులలో శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. తద్వారా విద్యార్థులు విద్యాభ్యాసంలో చక్కగా పాల్గొంటారని, ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల హాజరుశాతం కూడా గననీయంగా పెరుతుందన్నారు. ఇందకు తమ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మేడి శంకర్, సహచర ఉపాధ్యాయులు శ్యామల రవికుమార్, తూడి స్వరూపారాణిలతోపాటు ఎస్ఎంసి కమిటీ, కాలనీవాసుల సహకరం ఎంతో అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా అన్నెపర్తి గిరిని హెచ్ఎం ఇందిరాదేవి, ఉపాధ్యాయులు రవికుమార్, స్వరూపారాణి, ఎస్ఎంసి చైర్మన్ మేడి శంకర్, ఊట్కూరి రాజశేఖర్, రత్నం భార్గవి తదితరులు అభినందించారు.




# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరిక

***దేవరకొండ,10నవంబర్,ప్రభాతవార్త:***



దేవరకొండ పట్టణంలోని 15వ వార్డుకు చెందిన 30మంది యువకులు కొండమల్లేపల్లి మండలం చింతకుంట్ల గ్రామానికి చెందిన 50 కుటుంబాలు శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ నుండి బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్ పార్టీలో చేరినవారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# బాలు నాయక్ నామినేషన్

## ....తరలివచ్చిన కాంగ్రెస్ దండు

***చండూరు,10నవంబర్,ప్రభాతవార్త:***



అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల దాఖలు పర్వ ముగిసింది. చివరిరోజైన శుక్రవారం దేవరకొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నూనావత్ బాలునాయక్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా భారీగా జనంతో ర్యాలీగా విచ్చేసి నామినేషన్ వేశారు. దీంతో దేవరకొండ పట్టణమంతా జన సంద్రంగా మారింది.బాలునాయక్ వెంట మాజి సీఎల్పీనేత కుందూరు జానారెడ్డి, సిపిఐ రాష్ట్ర కమిటి కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులతో పాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలి వచ్చారు.

# విద్యార్థులు లక్ష్యసాధనకు నిరంతరం శ్రమించాలి






## ఇండియా లెట్రసీ ప్రాజెక్ట్ కెరీర్ గైడ్ కిషోర్‌బాబు

***కట్టంగూర్, నవంబర్ 10, ప్రభాతవార్త***

విద్యార్థులు భవిష్యత్తు లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్య సాధన దిశగా నిరంతరం శ్రమించి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఇండియా లెట్రసీ ప్రాజెక్ట్ కెరీర్ గైడ్ కోటా కిషోర్‌బాబు విద్యార్థులకు సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూర్‌లోశుక్రవారం ఇండియా ప్రాజెక్ట్ ఇండియా లెట్రసీ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో విద్యార్థిని,విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ (విద్య భవిష్యత్ కార్యాచరణ)పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కోట కిషోర్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రపంచస్థాయిలో జరుగుతున్న సాంకేతిక పరమైన మార్పుల గురించి వివరించారు.విద్యార్థులు వారి ఆసక్తి అభిరుచులకనుగుణంగా ఎలాంటి కోర్సులను ఎంచుకోవాలనేవిషయంను విద్యార్థులకు వివరించారు. అలాగే ప్రాజెక్టు యొక్క చాట్,బాట్,హెల్ప్ లైన్ నెంబర్ ద్వారా కోర్సులు వివిధ సంస్థలు అందించే ఉపకార వేతనాలు విద్యార్థుల యొక్క వ్యక్తిత్వ వికాసం తదితర అంశాల గురించి ఇచ్చిన హెల్ప్‌లైన్ నెంబర్‌ల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని వివరించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు రంగరాజు జ్యోతి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మరణించిన కార్యకర్త కటుంబ ఆర్థిక సహాయం

***ఆత్మకూరు(యం) ప్రభాతవార్త:***



కూరేళ్ల గ్రామంలో మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన కన్నెరబోయిన నర్సమ్మ కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ భాసబోయిన ఉప్పలయ్య యాదవ్ పరామర్శించి వారి కటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు ఎరుకల స్వామి, ఉపసర్పంచ్ కొమ్ము నరేష్, గ్రామ సెక్రటరీ జనరల్ గడ్డం అశోక్, జిల్లా నాయకులు ఉప్పల నర్సింహా, మోతె యాదిరెడ్డి, గ్రామ ప్రధాన కార్యదర్శి గడ్డం సురేష్, ఎస్సీ సెల్ మండల సెక్రటరీ జనరల్ ఉప్పల నర్సింహా, విద్యార్థి విభాగం కార్యదర్శి కూరెళ్ల మణి కుమార్, నాయకులు మోతే నందారెడ్డి, హన్మంతుల కుమార్, నార్కట్‌పల్లి రవి, కూరేళ్ల మత్స్యగిరి, దొంతబోయిన వెంకన్న, యాదగిరి, గడ్డం నగేష్, నార్కట్ పల్లి నవీన్, ఎల్లంకి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి రవీంద్రకుమార్ గెలుపుకై పూజలు

## ...యూత్ అధ్యక్షుడు పొట్ట మధు

***దేవరకొండ,10నవంబర్,ప్రభాతవార్త:***

దేవరకొండ ఎమ్మెల్యేగా రమావత్ రవీంద్రకుమార్ గెలవాలని కోరుతూ శుక్రవారం దేవరకొండ పట్టణ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పొట్ట మధు నల్లగొండ నియోజకవర్గం దర్వేశిపురంలోని ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవీంద్రకుమార్ అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని పూజలు చేసినట్లు తెలిపారు.ఆయన వెంట షేక్ జమీర్‌బాబా, అంకురి సంతోష్,నాగిళ్ల సంతోష్; జెల్లా వెంకటేష్, రాయల రవికిరణ్,తదితరులు ఉన్నారు.



# డిండిలో ఘనంగా గార్మీ పండుగ వేడుకలు

***డిండి, నవంబర్ 10, ప్రభాతవార్త***

డిండి మండలకేంద్రంలో గార్మీ పండుగ వేడుకలను శుక్రవారం రోజు మహబూబ్ ఏ సుభాని దర్గా దగ్గర గార్మీ పండుగను పురస్కరించుకొని దుర్గాలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గురువారం రాత్రి భారీ ఎత్తున ఊరేగింపుతో గంధము తీసుకొచ్చారు .ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా రాజినేని వెంకటేశ్వరరావు, తూము నాగార్జునరెడ్డి ,జంగారెడ్డి,మేకల సాయమ్మకాశన్న, మల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, గుర్రం రాములు, పున్న లింగమయ్య, దొంతినేని భగవంతు రావు, బాదముని శ్రీనివాస్‌గౌడ్, గిరమోని శ్రీను, గుర్రం సురేష్, వంగాల శేఖర్‌రెడ్డి, గంజి సురేష్, రషీద్,సిహెచ్ ప్రమీల, ఎం.ఏ.కలీం, బాబా, రషీద్, నిరంజన్ ,ఇస్మాయిల్, సోహెల్, షబ్బీర్,కరీం రహీం, అన్వర్, నిరంజన్, షబ్బీర్, వహాబ్, ఖయ్యూం, ముస్లిం మైనారిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఎంతో అరుదుగా కనిపించే మహాలక్ష్మి అమ్మవారి దేవాలయాలు

వైభవంగా ధనత్రయోదశి రోజున సామూహిక కుంకుమార్చన

దేవాలయాలను సంరక్షించడం మన ధర్మం -

*నార్కట్‌పల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త*





నార్కట్‌పల్లి మండలంలో మరో అద్భుత దర్శనీయ దేవాలయం శ్రీ మహాలక్ష్మి, పట్టాభి రామాలయం స్వర్ణగిరి మాండ్ర.చెర్వుగట్టు జడల రామలింగేశ్వర స్వామి, గోపలాయిపల్లి శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయం, అక్కెనపల్లి సాలగ్రామ వెంకటేశ్వర స్వామి వార్ల దేవాలయాల సరసన మరో మణిహారం లాంటి దివ్యక్షేత్రం స్వర్ణగిరి రామాలయం, శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవాలయాలు.చాలా అరుదుగా కనిపించే శ్రీ మహాలక్ష్మి దేవాలయం ఇక్కడ నిర్మించబడడం మరో విశేష ం.గ్రామాలలో ఆలయాలను సంరక్షించడం మన ధర్మం, అటువంటి ధర్మ స్థాపనకు పూనుకుని ఒకటి కాదు రెండు ఆలయాలను నిర్మించడానికి నార్కట్‌పల్లి వాస్తవ్యులు ఉండ్ర లింగారెడ్డి భాగ్యమ్మ దంపతులు తన జీవితంలో 14 సంవత్స రాలు కష్టపడిన ఫలితమే మాండ్ర- కక్కిరేణి గ్రామ శివారులోని స్వరణగిరి శ్రీ పట్టాభిరామాలయం, శ్రీమహాలక్ష్మి దేవాలయాలని యాదగిరిగుట్ట విశ్రాంత ప్రధానార్చకులు కారంపూడి నరసింహాచార్యులు మరియు అర్చక బృందం అన్నారు. రెండు నెలల క్రితం రామాలయ ప్రతిష్ఠాపన ఉత్స వాలు ముగిసినతరువాత గత వారం రోజుల క్రితం శ్రీ మహాలక్ష్మి దేవాలయ ప్రతిష్ఠాపన ఉత్స వాలు ముగిసిన అనంతరం మొదటి శుక్రవారం ధనత్రయోదశి కలిసి రావడంతో శ్రీ మహాలక్ష్మి వ్రతం, సామూహిక కుంకుమార్చనలు ఆలయ మహామండపంలో నిర్వ హించారు.గ్రామ చుట్టుప్రక్కల నుండే కాకుండా నార్కట్‌పల్లి, చిట్యాల మండలాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఆలయ స్థాపకులు ఉండ్ర లింగారెడ్డి భాగ్యమ్మ దంపతులు శ్రీ రామదాసు సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక కుంకుమార్చనలలో పాల్గొన్న మహిళలకు ఆలయ నిర్వాహకులు శ్రీ మహాలక్ష్మి వెండి రూపులను అందజేశారు.శ్రీ మహాలక్ష్మి అమ్మవారి కృపతో అందరూ సుఖశాంతులతో , వైభవాలతో తులతూగాలని ఈ ఏర్పాట్లు చేశామని వారు తెలిపారు.భక్తులు రానున్న కార్తీక మాసంలో ఈ రెండు దేవాలయాలలో ఏర్పాటు చేస్తున్న కార్తీక మాసోత్స వాలలో అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు.అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను, అన్నప్రసాద వితరణ చేశారు.కార్యక్రమంలో అర్చకులు, ఆలయ నిర్వాహకులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## పలు శాఖల అధిపతుల నియామకం

*నార్కట్‌పల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త*



విద్యాప్రమాణాలు మెరుగుపరుచుటకు సమాజ హితమైన పరిశోధనలకు ఆస్కారం ఉన్న సిలబస్‌ల రూపకల్పన, శాఖాపరమైన విధాన నిర్ణయాలను త్వరితగతిన జరిపించాలని ఎంజియు ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి అన్నారు.మహాత్మాగాంధి విశ్వవిద్యాలయంలో వివిధ శాఖల అధిపతులు మరియు బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌ల నియామకం శుక్రవారం జరిగినది. బయోటెక్నాలజీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా డా॥ప్రేమ్ సాగర్‌ను, బయోటెక్నాలజీ శాఖాధిపతిగా డా॥కె.మాధురి, బయోకెమిస్ట్రీ శాఖ అధిపతిగా డా॥ఎం.తిరుమల, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా డా॥ఎమ్. రామచందర్ గౌడ్‌లను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి అభినందనలు తెలిపారు.

## ఒకటా... రెండా...మూడా...




*చిట్యాల రూరల్,నవంబర్ 10, ప్రభాతవార్త:*

ఒకటి, రెండు,మూడు ఈ నెంబర్లు ఏమిటి అనుకుంటున్నారా? నకిరేకల్ నియోజకవర్గంలో ఎన్నికల బరిలో నిలిచిన ప్రధాన పార్టీల అభ్యర్థులకు ఈ ఎన్నికల్లో వరించే విజయాల సంఖ్య ఇది. బిజెపి తరపున నకిరేకంటి మొగిలయ్య, బిఎస్‌పి అభ్యర్థిగా ప్రియదర్శిని, సిపిఎం అభ్యర్థిగా బొజ్జ చిన్నవెంకులు తొలిసారిగా ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. ఈసారి ఎవరు గెలిచినా మొదటి సారిగా విజయం సాధిస్తారు. కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో నిలిచిన మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం 2014లో బిఆర్‌ఎస్ పార్టీ నుండి విజయం సాధించి 2018 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు గెలిస్తే రెండోసారి విజయం సాధించనవారవుతారు. ఇక 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించి 2014 ఎన్నికల్లో ఓడిపోయి తిరిగి 2018లో గెలిచిన బిఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మరోసారి విజయం సాధిస్తే మూడో గెలుపుతో హ్యాట్రిక్ సాధిస్తారు.

## మునుగోడు అసెంబ్లీకి నామినేషన్ వేసిన

### ...చర్లగూడెం ప్రాజెక్టు బాధితుడు మెగావత్ గణేష్

*మర్రిగూడ,10నవంబర్,ప్రభాతవార్త:*



శివన్నగూడెం ప్రాజెక్టులో భాగంగా భూముల కోల్పోయిన రైతులందరికీ అండగా ఉంటానని , రైతులందరికీ న్యాయం చేస్తానని మెగావత్ గణేష్ అన్నారు. శుక్రవారం మునుగోడు అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిస్తే ప్రాజెక్టులో భూములు కోల్పోయిన నిర్వాసితులకు అండగా ఉంటానని,వారికి న్యాయం చేస్తానని హామి ఇచ్చారు. అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షకు సైతం సిద్ధమని అన్నారు.మునుగోడు ఉప ఎన్నికల్లో రాజకీయ నాయకులు రైతులను మోసం చేశారన్నారు.ఖుదాబక్షిపల్లి గ్రామ శివారులో నిర్మిస్తున్న కట్ట నిర్మాణం 250 మీటర్లుగా మొదటగా ఇరిగేషన్ అధికారులు కన్ఫార్మ్ చేశారన్నారు. అనంతరం 600మీటర్లకు పెంచుతూ కేవలం కాంట్రాక్టర్ల లబ్దికోసం,ఆ గ్రామానికి చెందిన 35 కుటుంబాలను రోడ్డుపాలుచేస్తూ 57-36 ఎకరాల భూమిని లక్కోవాలని చూస్తున్నారని ఆరోపించారు. కుదాభక్షిపల్లి రైతులందరికీ తాను అండగా ఉంటానని అన్నారు.కట్ట వెనుకకు జరిపి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే మునుగోడు నియోజవర్గంలోని రైతులందరినీ ఏకం చేసి ఉధ్యమం చేస్తామని హెచ్చరించారు.ఈ నెల 30న జరుగనున్న ఎన్నికల్లో తనను గెలిపిస్తే రైతులందరికీ న్యాయం చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు బ్రహ్మాచారి ,మాదగోని సైదులు, బలరాం, లక్ష్మయ్య, జానయ్య, మెగావత్ సీత భిక్షమయ్య, పాల్గొన్నారు.

## కేతేపల్లిలో ఖాళీ అవుతున్న కారు

హస్తం మన నేస్తం అంటూ కదులుతున్న నకిరేకల్

*కేతేపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండల కేంద్రానికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ 05వ వార్డు సభ్యులు జటంగి వెంకన్న బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు నీలకంఠం రాంబాబు, జటంగి శివ, ఎలిజర్ల మహేష్, ఉప్పుల రమేష్, ఏర్పుల నాగయ్య, జటంగి సైదులు, నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## బిఆర్‌ఎస్‌లో భారీ చేరికలు

*చండూరు,10నవంబర్,ప్రభాతవార్త:*



చండూరు మున్సిపాలిటీ పరిధిలోని 4,5 వార్డులనుండి పలువురు బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. శుక్రవారం మాజి ఎమ్మెల్యే , బిఆర్‌ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో పార్టీ రాష్ట్ర నాయకులు బోయపల్లి అనంత కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్,బిజెపికి చెందిన 30 కుటుంబాలు బిఆర్‌ఎస్ పార్టీలో చేరాయి.బిజెపి పార్టీకి చెందిన ఎఫ్‌ఏసిఎస్ మాజి డైరెక్టర్ నేలపట్ల భిక్షమయ్య, అయితగోని లక్ష్మిపతి, నేలపట్ల అంజయ్య, బోయపల్లి వెంకన్న, సల్కునూరి సైదులు, అంబాల అంజయన, బోయపల్లి వెంకన్న, గుండు నాగరాజు, కొంపెల్లి ఆంజనేయులు, నకిరికంటి వెంకన్న, కాంగ్రెస్‌పార్టీకి చెందిన బొల్లం సీతారాములు, బొల్లం మల్లయ్య, చింతకుంట్ల శ్రీనివాసులు, బొల్లేపల్లి చిన్న మల్లేష్, నేట్టు శంకర్, నేరల యాదయ్య, ఎస్‌కె.బషీర్, ఎస్‌కె.హుస్సేన్, ఎస్‌కె.లతీఫ్,రంజాన్,ఇమామ్ ,గండు వెంకన్న, మారగోని నరసింహ పార్టీలో చేరినవారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ వార్డు అధ్యక్షుడు నకరికంటి రామలింగంగౌడ్, ఇరిగి రామకృష్ణ, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు నేలపట్ల యాదగిరి,నకరికంటి వెంకన్న, ఇరిగి రామన్న, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ అభ్యర్థి కూసకుంట్ల గెలుపు ఖాయం

...ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి

*మర్రిగూడ,10నవంబర్,ప్రభాతవార్త:*



మునుగోడు అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపు ఖాయం అని మర్రిగూడ ఎంపిపి మెండు మెహన్ రెడ్డి అన్నారు.శుక్రవారం ఆయన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో 20 వేలకు పైగా మెజార్టీతో కూసు కుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపొంది హ్యాట్రిక్ సాధించనున్నారని అన్నారు.గత ప్రభుత్వాల కంటే బిఆర్‌ఎస్ ప్రజా సంక్షేమాలు అందించడంలో దేశంలో ప్రథమ స్థానంలో ఉన్నదని తెలిపారు. ప్రజా సంక్షేమ ఫలితమే సిఎం కెసిఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆకాంక్షిస్తున్నారని అన్నారు. ఎన్ని పార్టీలు ఏకమైనా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపును, విజయాన్ని ఆపలేరని ఎంపిపి మెండు మోహన్ రెడ్డి అన్నారు.

# గూడూరు నారాయణరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్పునకు కృషి చేస్తా

**కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్**
**భువనగిరిలో బీజేపీ భారీ ర్యాలీ తరలివచ్చిన పార్టీ శ్రేణులు**



**భువనగిరి ప్రభాతవార్త :** భువనగిరి బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్పునకు ఆరు నెలల్లో కృషి చేస్తానని కేంద్రా క్రీడా శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు. శుక్రవారం గూడూరు నారాయణరెడ్డి బీజేపీ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా భారీ జన సమీకరణ మధ్య నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా వినాయక చౌరస్తా వద్ద జరిగిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించారని, తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేసి డబుల్ ఇంజన్ సర్కారుతో తెలంగాణను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకునే బాధ్యత బీజేపీ నాయకులు, కార్యకర్తలదే అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయల నిధులను తెలంగాణ ప్రభుత్వానికి విడుదల చేస్తే వాటితో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ కేంద్ర ప్రభుత్వం పేరును ప్రజలకు తెలియజేయకుండా కేసీఆర్ ప్రభుత్వం మోసం చేస్తుందని విమర్శించారు. సొమ్మొకరిది సోకు ఒకరిది అనే తరహాలో తెలంగాణ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజలు ఆలోచేన చేసి కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం బీజేపీ ఉంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని, ఈ నేపథనంయలో బీజేపీకి మద్దతు ఇచ్చి పువ్వు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో నారాయణరెడ్డిని గెలిపించాలని కోరారు. నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో పనిచేయడం చాలా సంతోషంగా ఉందని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత భువనగిరి ప్రాంతంలో ఐటీ హాబ్ ఏర్పాటు చేసి 30 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత స్వంత నిధులతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తానని, వలిగొండ మండలాన్ని హెచ్ఎండిఏ పరిధిఓలకి తీసుకొచ్చి వలిగొండ మండలాన్ని అభివృద్ధి చేస్తానని, మూసి నది ప్రక్షాళన చేపిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. సభకు ముందు నియోజకవర్గ వ్యాప్తంగా వందలాది మంది పార్టీ శ్రేణులు వివిధ వాహనాలలో జిల్లా కేంద్రానికి తరలివచ్చారు. స్టేషన్ రోడ్డులోని సాయిబాబా గుడి నుండి ఓపెన్ టాప్ జీపులో కేంద్రమంత్రి ఠాకూర్‌తో రాష్ట్ర, జిల్లా నాయకులతో కలిసి అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి పార్టీ శ్రేణుల భారీ ర్యాలీ మధ్య ముందుకు సాగారు. ఈ ర్యాలీలో బతుకమ్మ, బోనాలు, కోలాట కళాకారులు, డప్పు వాయిద్య కళాకారులు మధ్య ర్యాలీ అట్టహాసంగా సాగింది. వినాయక చౌరస్తా వద్దకు చేరుకోగానే జెసిబి సహకారంతో భారీ తులసి దండను నారాయణ రెడ్డి, కేంద్ర మంత్రులకు వేసి ఘన స్వాగతం పలికారు. చౌరాస్తా నలుమూలల బీజేపీ కార్యకర్తలతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు పాశం భాస్కర్, నర్ల నర్సింగ్ రావు, పడమటి జగన్మోహన్ రెడ్డి, కౌన్సిలర్ మాయ దశరథ, పట్టణ శాఖ అధ్యక్షులు ఉమా శంకర్, ఇతర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**మిర్యాలగూడ డిఎస్పి వెంకటగిరి**



**మిర్యాలగూడ క్రైం,నవంబర్ 10 ప్రభాతవార్త :** నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ డిఎస్పి బి.వెంకటగిరి అన్నారు. శుక్రవారం స్థానికంగా అయన మాట్లాడుతూ తెలంగాణ మోటర్ రవాణా చట్టం నిబంధనల మేరకు వాహనదారులు విధిగా అన్ని పత్రాలను కలిగి ఉండాలని, నెంబర్ ప్లేట్ లేని వాహనాలే కాకుండా నిర్ణిత ధృవపత్రాలు లేని వాహనాలను సీజ్ చేస్తామన్నారు. వాహనాల తనిఖీల్లో భాగంగా పట్టుబడిన వాహనాలను విధిగా సీజ్ చేసి కోర్టుకు సరెండర్ చేయనున్నట్లు తెలిపారు. వాహనదారులు వాహనదృవపత్రాలు, నెంబర్ ప్లేట్ల వినియోగంపై అవగాహన పెంచుకొని పోలీసులకు సహకరించాలన్నారు. వాహనదారులు ఉద్యోగులైనా, వ్యాపారులైన, ఏ కేటగిరికి సంబంధించిన వారైనప్పటికీ నిబంధనలు పాటించాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే యాజమానులే పూర్తి బాధ్యత వహించాలన్నారు. అయన వెంట సిఐలు రాఘవేందర్, నర్సింహరావులున్నారు.

# పార్టీలో చేరిన వారికి ప్రాధాన్యత

**ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**



**హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 10 ప్రభాతవార్త :** కాం గ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ పదవుల్లో ప్రాధాన్యత ఇస్తామని నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ లోని ఎంపి క్యాంప్ కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌పార్టీ నుండి 100 కుటుంబాలు, గోవిందపురంకు చెందిన 100 బిఆర్ఎస్ కుటుంబాలు ఎంపి ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలకు ప్రజల నుండి మంచి స్పందన వస్తుందన్నారు. రాష్ట్రంలో కాం గ్రెస్ పార్టీకి విశేష స్పందన ప్రజల నుండి లభిస్తుందన్నారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈనెల 30న జరిగే హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు హస్తం గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలి. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, ఆదెర్ల శ్రీనివాసరెడ్డి, వల్లపుదాసు కృష్ణ, సైదామేస్త్రీ, కడియాల రామకృష్ణ, జక్కుల మల్లయ్య, పండ్లహుస్సేన్, పలువురు నాయకులు

# మునుగోడులో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

**కాంగ్రెస్ అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి**




చండూరు,10నవంబర్,ప్రభాతవార్త : మునుగోడు గడ్డమీద మరోసారి కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన సిపిఐ నాయకులతో కలసి మునుగోడు నియోజకవర్గంలోని చండూరులో నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం మాట్లాడుతూ సిపిఐ, కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. నామినేషన్ ఘటం పూర్తయిందని, ఇక మిగిలింది ధర్మ యుద్ధం అని, కెసిఆర్ కుటుంబానికి ,నాలుగకోట్ల మందికి జరుగుతున్న ఆత్మగౌరవ పోరాటం అన్నారు. తెలంగాణ ప్రజలను కెసిఆర్ మోసం చేస్తున్నాడని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చాడని ఆరోపించారు. మునుగోడు గడ్డ కాంగ్రెస్ అడ్డా అని , రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. మునుగోడుకు సేవ చేసే అవకాశం మరోసారి ఇవ్వాలని కోరారు. నా రాజీనామాతోనే మునుగోడుకు నిధులు వచ్చాయని, అభివృద్ధి జరుగుతుందని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ జెండా తెలంగాణలో ఎగురవేయాలని, చెయ్యిగుర్తుపై ఓటు వేసి సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కౌలాష్‌నేత, సిపిఐ జాతీయ కమిటి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, మునుగోడు జడ్పీటిసి నారబోయిన స్వరూప రవి ముదిరాజ్, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, నారాయణపురం ఎంపిపి ఉమా ప్రేమ్‌చందర్‌రెడినడ, కోడి గిరిబాబు, కోడి శ్రీనివాసులు, దోటి వెంకటేష్ యాదవ్, కొరిమి ఓంకారం ,నాంపల్లి వైస్ ఎంపిపి అనంత వీణ స్వామి గౌడ్, మాజి ఎంపిపి రాజవర్ధన్‌రెడ్డి , జిల్లా నాయులు వేమిరెడ్డి జితేందర్‌రెడ్డి, మునుగోడు కోఆప్షన్ రఫిక్, పలువురు ఎంపిటిసిలు, సర్పంచులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# చెక్కు తీసుకో..

## పార్టీ కండువా కప్పుకో

## ఆలేరు నియోజకవర్గంలో విచిత్రం





**గుండాల, ప్రభాతవార్త :** అడ్వాన్స్ చెక్కు తీసుకో పార్టీ కండువా కప్పుకో .. అంటూ ఒక ప్రధాన పార్టీ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థి గత 10 రోజులుగా సరికొత్త రాజకీయ పర్వానికి తెరలేపారు. ఇది ప్రస్తుతం ఆలేరు నియోజకవర్గంలో జోరుగా చర్చ కొనసాగుతుంది. ప్రత్యర్థి పార్టీని గట్టిగా దెబ్బతీయాలనే కొత్త ఆలోచనతో ఒక ప్రధాన పార్టీ నుండి పోటీ చేసిన అభ్యర్థి నయా రాజకీయాలకు కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. వివిద పార్టీల్లో గత కొంతకాలంగా అసమ్మతిగా ఉన్న నేతలకు ఒక ప్రధాన పార్టీ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థి తన వైపు మలుచుకోవడానికి పాచికలను డబ్బుల రూపాన ఏర వేస్తున్నారు. ఆలేరు నియోజకవర్గం నుండి ఒక ప్రధాన పార్టీ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థి సొంత పార్టీ నేతలతో సహకారం లేకపోవడంతో ప్రత్యర్థి పార్టీలో అసమ్మతితో ఉన్న నేతలను డబ్బులను ఎరవేస్తూ తన వైపు తిప్పుకోవడానికి సామ, ధాన దండోపాయాన్ని ఉపయోగిస్తున్నారు. ప్రధానంగా నియోజకవర్గం పరిధిలోని వివిధ మండలాల నుండి పార్టీలోకి చేరితే బంపర్ ఆఫర్ నగదు రూపకంగా ఇచ్చేస్తాంటూ పాచికలను ఏరవేస్తున్నారు. గత 15 రోజులుగా నియోజకవర్గం పరిధిలోని కొంతమంది నాయకులను వివిధ పార్టీల నుండి చేర్చుకుని కండువాలు కప్పించుకున్న నేతలు పార్టీలో చేరకముందే ఇచ్చిన కమ్మిట్మెండ్లు బెడుస్తుండడంతో ఎక్కడ అసలుకే కొంప మునుగుతుందని ఉక్కిరిబిక్కిరికి గురువుతూన్నరు. సదరు అభ్యర్థి 10 రోజుల గడువు ఇస్తూ చెక్కులు అంటగడుతున్నారు. ఇట్టి చెక్కులు డబ్బులు విత్‌డ్రా చేసుకోవడానికి చెల్లుబాటు కాకపోతే బాటన నిలదీయడానికి సమాయత్త అవుతున్నారు. అసలుకే కొంప మునిగే వాతావరణం కనిపించడంతో సదరు అభ్యర్థి గెలుపు కోసం రాత్రి, పగలు శ్రమిస్తున్న నేతలు తలలు పట్టుకుంటున్నారు. నవంబర్ 25 లోపు ఇచ్చిన చెక్కులకు సరిపోయే నగదును బ్యాంకుల్లో జమ చేయకపోతే జెండా మార్చేస్తామంటూ ఇప్పటికే అనేక మంది సదరు నేత ఇంటికి వెళ్ళి నిర్మోమాటంగా తేల్చి చెప్పినట్లుగా తెలుస్తుంది. మేము మిమ్మల్ని నమ్మి 15 ఏండ్లుగా పార్టీలు వివిధ పదవులు అనుభవించి, ఆయా పార్టీలకు రాజీనామా చేసి మీ పార్టీలో చేరాం, మిమ్మల్ని నమ్మి మా రాజకీయ భవిష్యత్తును తాకట్టు పెట్టాం... ఇచ్చిన కమిట్మెంట్ పూర్తి చేయకపోతే మీరిచ్చిన చెక్కులతో నియోజకవర్గం కేంద్రమైన ఆలేరు చౌరస్తాలో చెక్కులతో మీరు చేసే మోసాలను ఎండగడతామంటూ పార్టీలో చేరిన కొంతమంది నేతలు ఇప్పటికే సదరు అభ్యర్థికి అల్టిమేట్ ఇవ్వడంతో ఇటు ప్రచారం ముందుకు నడప లేక ఒక వైపు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక తీవ్ర గందరగోళ పరిస్థితి నడుమ ప్రచార పర్వాన్ని కొనసాగిస్తున్నారు. వాస్తవంగా కొంతమంది వివిద పార్టీలో క్రియాశీల పదవులు అనుభవించి పార్టీలో చేరితే డబ్బులు ఏరవేసి బంపర్ ఆఫర్ తీసుకోడని అంటూ చేసిన పాచికలకు తల ఊపి కండువాలు మార్చారు. ఇదిలా ఉంటే ఇప్పటికే టిక్కెట్ తెచ్చుకోవడానికి అది నాయకత్వానికి కోట్లు రూపాయలు చెల్లించుకోక తప్పలేదు. అన్నగారు చేతులు జోడించి మిమ్మల్ని వేడుకుంటున్నా, మరో 10 రోజులు అవకాశం ఇవ్వండని, మీకు ఇచ్చిన కమిట్మెంట్ మేరకు బ్యాంకుల్లో నగదును జమ చేస్తానని భరోసా కల్పిస్తూ సదరు అభ్యర్ది కాలం వెల్లదీస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం తెలుస్తుంది. కాగా దశాబ్దాల తరబడి నుండి కొనసాగిన పార్టీని వదిలి పార్టీ కండువా మారుస్తే అనతికాలంలోనే లక్షాధికారిణి కావచ్చునని దురాశతో కన్నతల్లి లాంటి పార్టీని వదిలి కొంతమంది ఇతర పార్టీల కండువాలను మెడలో వేసుకుని గ్రామాల్లో తిరుగుతున్నారు. ఇచ్చిన మాట నెరవేరిస్తే ప్లాట్లు, ఇల్లు కట్టుకోవచ్చని ఆశతో కుటుంబ సభ్యులను సైతం మెప్పిసు ఇంటి దగ్గర నయా పైసా పనులు చేయకుండా సదరు అభ్యర్ధి వెనకాల దినమంతా తిరుగుతున్నారు. నేను గెలవగానే మీ జాతకాలనే మార్చేస్తానంటూ చెప్పిన అభ్యర్ధి మాటలు నమ్మి పార్టీ మారి కండువాలు వేసుకున్న కొంతమంది నేతలు వాస్తవ సమాచారం తెలుసుకుని ముందుకు నుయ్యి ... వెనుక గొయ్యి అన్న చందంగా కొట్టుమిట్టాడుతున్నారు. తమకు బంపర్ ఆఫర్ అంటూ మాయమాటలు చెప్పి కండువాలు మార్పించిన నేతలే గెలవడానికి తనకున్న స్థిర, చర ఆస్తులను పూర్తిగా అమ్ముకోవడంతో పాటు మరికొన్నింటిని బ్యాంకుల వద్ద, ఫైనాన్షియల్ వద్ద తాకట్టు పెట్టి కోట్ల రూపాయలు తెచ్చినట్లు ఇటీవల కండువాలు మార్చిన నేతలు ఆరా తీసి తెలుసుకున్నట్లు తెలుస్తోంది. వాస్తవ విషం తెలియడంతో మనకు ఇచ్చిన చెక్కులు తక్షణమే చెల్లుబాటు అయ్యేలా రాయబారం నడిపిన నేతలతో తీవ్ర ఒత్తిడి పెంచినట్లు తెలుస్తోంది.

# జిల్లాలో పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు కృషి



-అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల ఏర్పాటు

-ఎన్నికల నిర్వహణ సిబ్బందికి పూర్తి స్థాయిలో శిక్షణ తరగతులు నిర్వహణ

-కమిటీల పనితీరును అభినందించిన అబ్జర్వర్లు

**సూర్యాపేట, ప్రభాతవార్త:** జిల్లాలో శాసనసభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు నియమించిన అన్ని బృందాలకు పూర్తి స్థాయిలో శిక్షణ అందించామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్ అన్నారు. శుక్రవారం శాసనసభ ఎన్నికల సందర్భంగా జిల్లాకు నియమించిన సాధారణ పరిశీలకులు, వ్యయ పరిశీలకులు అలాగే పోలీస్ పరిశీలకులతో శాసనసభ ఎన్నికల నిర్వహణ విధి విధానాలపై ఏర్పాటు చేసిన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని నియోజకవర్గ స్థాయిలో ఓటర్ చైతన్య కార్యక్రమాలు చేపట్టి ఓటు అవశ్యకతపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. తదుపరి జిల్లా, మండల, గ్రామ స్థాయిలో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించామని, అలాగే 5కె రన్ నిర్వహించామని, ఓటింగ్ యంత్రాలపై అర్వులపై ఓటర్‌లకు అవగాహన కల్పించామని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో ఇప్పటికే మౌలిక వసతులు కల్పించనైనదని, కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అంగవైకల్యం, అందులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసామని, అలాగే బ్రెయిన్ లిపిలో ఉన్న నమూనా బ్యాలెట్‌పై ఓటు వినియోగంపై 2113 మంది అంధులు, చెవిటి, మూగ 1814 మందికి త్వరలో అవగాహన కల్పించడం జరుగుతుందని అలాగే వృద్ధులు, అందులకు ఇప్పటికే గుర్తించిన కేంద్రాలలో 708 వీల్ చైర్స్ ఏర్పాటు చేసామని వివరించారు. జిల్లా స్థాయి చెక్ పోస్టులు, అలాగే రాష్ట్ర స్థాయి సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల్లో పటిష్ట భద్రత ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని తనిఖీలు చేపడుతున్మామని, అలాగే ఎన్నికల నేపథ్యంలో ఇతర జిల్లాలో ఉన్నతాధికారులతో సమావేశాలు చేపట్టామని వివరించారు. జిల్లాలో ఇప్పటికే ఒక లక్షా నాలుగు వేల ఎపిక్ కార్డులు అందించామని, 388 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు. గుర్తించిన 640 పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఎంసీసీ కింద మూడు కేసులు చేసామని, సర్వీస్ ఓటర్లు 489, అత్యవసర సర్వీస్‌కు 933 మందికి పోస్టల్ బ్యాలెట్ ఫామ్ 12 డి అందించామని తెలిపారు. సి.విజిల్ ద్వారా 238 ఫిర్యాదులు పరిష్కరించామని పేర్కొన్నారు. 9వ తారీఖు వరకు పట్టుబడ్డ నగదు, బంగారు, వెండి ఇతర వస్తువులు విలువ రూ.4,41,87,404లో ఆధారాలు చూపిన బాధితులకు రూ.3,08,13,038 విడుదల చేశామని, అలాగే మిగిలినవి ఐటీ శాఖకు రూ.1,21,95,226లు రిఫర్ చేయడం జరిగిందని, అలాగే పెండింగ్‌లో రూ.44,840లు ఉన్నాయని అన్నారు. అబ్కారీ శాఖ ఆధ్వర్యంలో 465 కేసులు నమోదు అలాగే 235 మందిని అరెస్టు చేయడం, అలాగే తనిఖీలలో 4,77,912 లీటర్‌ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నమని వాటి విలువ రూ.3,21, 94, 124 ఉంటుందని మొత్తం 31 వాహనాలు సీజ్ చేశామని తెలిపారు. అనంతరం ఎస్పీ రాహుల్‌హెగ్డే మాట్లాడుతూ .. పోలింగ్, కౌంటింగ్‌కు పటిష్ట భద్రత కల్పిస్తామని, ఇప్పటికే 8 కంపెనీల పోలీసు బలగాలు జిల్లాకు వచ్చాయని, అలాగే మరో మూడు పోలీసు బలగాలు త్వరలో జిల్లాలకు రానున్నాయని వివరించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై గట్టి నిఘా పెట్టామని వివరించారు. అనంతరం సాధారణ పరిశీలకులు డా.ఏ.కౌశిగన్, బాలకిషన్ ముండ, వ్యయ పరిశీలకులు ప్రమోద్‌కుమార్, విజయ్‌నెట్‌కే, పోలీసు పరిశీలకులు ఫరహత్ అబ్బాస్‌లు ఎన్నికల ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని జిల్లా ఉన్నతాధికారులు సూచనలు, సలహాలతో జిల్లా యంత్రాంగం ఎన్నికల నిర్వహణ, కేటాయించిన విధి విధానాలు అద్భుతంగా ఉన్నాయని ఈ సందర్భంగా అబినందించారు అంతకు ముందు పీపీటీ ద్వారా జిల్లాలోని నియోజకవర్గాల నైసర్గిక స్వరూపాలపై వివరించారు. తదుపరి మీడియా సెంటర్, సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్, డిజిటల్ బ్యాంకింగ్ కేంద్రం, ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్‌లను జిల్లా కలెక్టర్‌తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీ.హెచ్.ప్రియాంక, అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, నోడల్ అధికారులు, సెక్టార్ అధికారులు, ఏవో సుదర్శన్‌రెడ్డి, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దగాపడ్డ ఉద్యమకారులను ఏకం చేస్తాం



-జేఏసి చైర్మన్ రాజమల్లరెడ్డి

**బొమ్మలరామారం ప్రభాతవార్త :** దగాపడ్డ మలిదశ తెలంగాణ ఉద్యమకారులను ఆలేరు నియోజవకవర్గ వ్యాప్తంగా ఏకం చేస్తామని జెఏసి మండల కన్వీనర్ సిహెచ్ రాజమల్లారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఉద్యమంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఆస్తులను ఖర్చు చేసుకొని ఉద్యమంలో ఉద్యమం చేసి కేసుల పాలైన వారితో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమం అప్పుడు తీవ్రంగా ఉద్యమం చేశామని ధర్నాలు రాస్తారోకోలు అప్పుడు తెలంగాణ రాష్ట్ర జెఏసీ చైర్మన్ కోదండరాం పిలుపుమేరకు ప్రతి ఒక్క కార్యక్రమాన్ని తూచా తప్పకుండా నిర్వహించి తెలంగాణ ఉద్యమ సమయంలో పోలీసులతో లాఠీలు దెబ్బలు తిని ఉద్యమం నడిపించామని తెలంగాణ వచ్చిన తర్వాత ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడానికి తెలంగాణ సాధించిన పార్టీలో అప్పట్లో టిఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు ఇచ్చి ఉద్యమ బిడ్డగా ఆలేరు ఎమ్మెల్యేగా గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిని గెలిపిస్తే ఈ పది సంవత్సరాల కాలంలో మలిదశ ఉద్యమ కారులను గౌరవించ కుండా ఉద్యమం చేసిన వారిని దగ్గరికి రానివ్వకుండా ఆమె పాలన సాగించి ఉద్యమకారులను దూరం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమం చేసేటప్పుడు పదవులు వస్తాయని మాకేదో జరుగుతుందని ఉద్యమం చేయలేదని తెలంగాణలోని ప్రతి గ్రామం బాగుపడుతుందని, మా ఆత్మగౌరవం పెరుగుతుంది అనే ఉద్దేశంతో ఉద్యమం చేశామని కానీ పది సంవత్సరాలు గడుస్తున్న ఆలేరులో అభివృద్ధి శూన్యమని ఆయన అన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అందుకే కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బీర్ల ఐలయ్యకు మండల జేఏసీ తరపున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్టు ఆయన తెలిపారు. తెలంగాణను ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి రాష్ట్రాలలో బలైపోయిందని వారికి రుణం తీర్చుకునే సమయం 2023 ఎలక్షన్‌లో ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఉదేశంతో జేఏసి తరపున కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నమని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..మంచి కోరుకొని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి జేఏసీ మద్దతు ఇవ్వడం ఎంతో సంతోషకకరమని ఆలేరులో నియంత పాలనపోయి ప్రజలకు మేలు చేసే నాయకులను ప్రతి ఒక్క తెలంగాణ ఆలేరు ప్రజలు ఆలోచించుకొని ఓటు వేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగర్తి మల్లేశం, సీనియర్ నాయకులు మంద్రి కృష్ణారెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ మేకల ధనరాజ్, సీనియర్ పాత్రికేయులు లింగా రామచంద్ర గుప్తా, రామలింగంపల్లి ఎంపీటీసీ ఎర్వా హేమంత్ రెడ్డి, సీనియర్ తెరాస నాయకులు ఆంజనుయులు తిమ్మాపూర్ ఎంపీటీసీ శ్రీహరి నాయక్, స్థానిక ఎంపీటీసీ మైలారం ఈదమ్మ యాదయ్య, మాజీ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాకల బిక్షపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వైస్ రాజేష్, పైలెట్ బేతాళ శ్రీనివాసులు పాల్గొన్నారు.



# పట్టణాభివృద్ధికి సహకరించండి, ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు

*మిర్యాలగూడ, నవంబర్ 10 ప్రభాతవార్త*

రాష్ట్రంలోని మిర్యాలగూడ నియోజకవర్గాన్ని రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దేందుకు తాను చేస్తున్న కృషికి మీరందిస్తున్న సహకారం మరవలేనిదని, అభివృద్ధిని కొనసాగించేందుకు మరోసారి అవకాశం కల్పించాలని మిర్యాలగూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వజూనియర్ కళాశాల ప్రాంగణంలో మార్నింగ్ వాకర్స్‌తో మాట మంతినెరిపారు. ఓపెన్ జీమ్ చేస్తున్న వారిని అయన అత్మీయంగా పలకరించారు. అనంతరం అయన మాట్లాడుతూ సమగ్ర పట్టణాభివృద్ధి కొరకు పనిచేస్తున్న వారికి అండడగా ఉండాలన్నారు. అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న తాను పట్టణాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో నిధుల సమీకరణ, పనులు చేపట్టడంతో పాటు మినిరవీంద్రభారతి, అధునాతన వైకుంఠదామం, మినిట్యాంక్‌బండ్, పట్టణ ప్రధాన కూడళ్ల సుందరీకరణ తదితర పనులను చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, బిఆర్ఎస్ పట్టణ ప్రధానకార్యదర్శి పెద్ది శ్రీనివాస్‌గౌడ్,



మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు), కౌన్సిలర్ ఉదయ్‌భాస్కర్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ పశ్యా శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, ఘంటా శ్రావణ్‌రెడ్డి, సక్రామ్‌నాయక్, కుర్ర కృష్ణకాంత్, వాంకుడోతు సురేష్‌నాయక్, రహమాన్‌ఖాన్, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బత్తుల

*మిర్యాలగూడ, నవంబర్ 10 ప్రభాతవార్త*



గల్లీ లీడర్..ఢిల్లీ రాజకీయాల్లో నెగ్గి సామాజక సేవను ప్రజాసేవగా అమోదం పొందేందుకు అవకాశంగా ఎంచుకున్న రాజకీయమార్గం కల గురువారం రాత్రి అభ్యర్థిత్వ ప్రకటనతో సాహకారమైంది. ప్రముఖ సామాజికవేత్తగా, మిర్యాలగూడ పట్టణ మున్సిపల్‌ఫ్లోర్‌లీడర్‌గా మిర్యాలగూడ పట్టణంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా అశేష జనవాహిని గుండెల్లో చదరని ముద్రవేసిన బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) మిర్యాలగూడ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పార్టీ అధిష్టానం ప్రకటించడంతో పార్టీ శ్రేణుల్లో హర్షాతిరేఖాలు వ్యక్తమయ్యాయి. కాంగ్రెస్ టిక్కెట్ కేటాయింపులో అధ్యంతం ఉత్కంటతో ఎదురు చూసిన పార్టీ అభిమానులు, కార్యకర్తలు అయనకు టికెట్ కేటాయించడం పట్ల భాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ చివరి వరకు పొత్తుల పేరుతో ఉత్కంఠ లేపినప్పటికి అధిష్టాన సర్వేలో అయనే ముందుండడంతో పొత్తులు సైతం పక్కన పెట్టి ప్రజానాయకుడిగా గుర్తించిన అయనను తమ పార్టీ అభ్యర్థిగా ప్రకటించాయి. ట్రాన్స్‌ఫోర్టు యాజమానిగా బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) పలు సేవా కార్యక్రమాలు చేసి అందరి మన్ననలు పొందారు. రాజకీయాలకతీతంగా నియోజకవర్గంలో గత పదేళ్లుగా పలు సామాజిక, అధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టడంతో పాటు పలువురికి విరాళాలు, అన్నదానాలు, పెళ్లి కానుకలు తదితర కార్యక్రమాలను చేపట్టారు. ప్రస్తుతం బిఆర్ఎస్ ఒక్క వ్యక్తి కాదని, ప్రజలిచ్చిన శక్తితో ఒక వ్యవస్థగా రూపాంతరం చెందిన అయన ప్రచారమే అక్కరలేని వ్యక్తిగా నిలి చిపోయారు. అంధ్రప్రదేశ్‌లోని దాచేపల్లి మండలం మాదినపాడు గ్రామానికి చెందిన బత్తుల ఈశ్వర్‌రెడ్డి-వెంకట్రామమ్మల కుమారుడైన బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్నె గ్రామంలో మే 4 1969లో జన్మించారు. స్వగ్రాంలోనే ఒకటి నుండి 10వ వరకు విద్యాభ్యాసం చేశారు. భార్య మాధవి, కుమారులు సాయిప్రసన్నకుమార్, ఈశ్వ ర్గ ణేష కుమార్‌లున్నారు. 2020లో కాంగ్రెస్ పార్టీలోచేరి కౌన్సిలర్‌గా గెలుపొంది బిఎల్అర్‌గా ప్రాచుర్యం పొందిన అయన కాంగ్రెస్ పార్టే కుటుంబంగా పార్టీ కార్యకర్తలే కుటుంబ సభ్యులుగా వారితో బాటు పలు వర్గాల మద్దతు పొందిన అయన కాంగ్రెస్ అభ్యర్థిగా మిర్యాలగూడ ఎన్నికల క్షేత్రంలో రంగంలో నిలిచారు.

## భారాస విజయంతోనే అభివృద్ధి సాధ్యం

*త్రిపురారం,10నవంబర్,ప్రభాతవార్త:*

దేశానికే రోల్ మోడల్ పాలన అందిస్తున్న కెసిఆర్ నాయకత్వంలోని భారాస ప్రభుత్వాన్ని ఆదరించి అండగా ఉంటే అభివృద్ధి కొనసాగుతుందని నాగార్జున సాగర్ ఎన్నికల ఇన్చార్జ్ , ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని జి.అన్నారం , దుగ్గేపల్లి గ్రామాలలో భారాస అభ్యర్థి నోముల భగత్ మాతృమూర్తి లక్ష్మితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశలు ఆకాంక్షలను గుర్తించి వారి అవసరాలను తీర్చడంతోపాటు అభివృద్ధి సంక్షేమాన్ని సమాన స్థాయిలో అందిస్తూ సుపరిపాలనచేస్తూ అందరికి అందుబాటులో ఉంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్న నోముల భగత్‌కుమార్‌ను అత్యధిక

మెజార్టీతో గెలిపించాలన్నారు.ఎన్నికల ప్రణాళికను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలను, నాయకులను కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, బారాస మండల అధ్యక్షులు నరేందర్, కామర్ల జానయ్య, వనజ , దశరథ,తదితరులు పాల్గొన్నారు. అదేవిదంగా




మండలంలోని కాపువారిగూడెం, లచ్చాతండా, బీశ్యాతండా, పలుగుతండా తదితర గ్రామాలలో నోముల భగత్ సతీమణి నోముల భవాని పార్టీ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు మాదా ధనలక్ష్మి, నాగమణి, చంద్రకళ, వినోద తదితరులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో పలు వీధుల్లో జిల్లా రైతుబంధు సమితి సభ్యులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైరం కృష్ణ, సైదులు, యాదయ్య, సుమలత, శంకర్, కొండల్, జాన్‌రెడ్డి,అలివేలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలపై విస్తృత ప్రచారం చేపట్టాలి

*త్రిపురారం,10నవంబర్,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించే దిశగా కాంగ్రెస్ ఇటీవల ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు గోపగాని మాధవి అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలో జడ్పిటిసి ధనావత్ భారతితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుస్థిరమైన పాలనతోపాటు అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా విభాగం అధ్యక్షులు పద్మ, ఎస్టీ విభాగం అధ్యక్షుడు వెంకట్రాం నాయక్,పాండు నాయక్,తదితరులు పాల్గొన్నారు అదేవిదంగా మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ మాజి అధ్యక్షులు చిలుముల శీను



ఆధ్వర్యంలో కాంగ్రెస్ పథకాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ హుస్సేన్, నాగరాజు, శ్యాంసుందర్‌రెడ్డి, రవి, జహంగీర్, సైదులు,నరేష్, మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.




## ముస్లీం మైనార్టీలు భారాసకు అండగా ఉండాలి

**-ఎన్‌బిఅర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్ధార్థ**

*మిర్యాలగూడ, నవంబర్ 10 ప్రభాతవార్త*



ముస్లీం మైనార్టీల సంక్షేమం కొరకు ప్రభుత్వం పలు పథకాలు ప్రవేశపెట్టిందని, పథకంలో లబ్దిపొందిన వారందరు ప్రచారకర్తలుగా పనిచేసి భారాసకు అండగా ఉండాలని ఎన్‌బిఅర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ అన్నారు. శుక్రవారం పట్టణంలోని బంగారుగడ్డ ప్రాంతంలో ముస్లీం మైనార్టీలను కలుసిన అనంతరం అయన మాట్లాడుతూ బిఅర్ఎస్ ప్రభుత్వం ముస్లీం మైనార్టీల సంక్షేమం కొరకు అమలు చేస్తున్న పథకాలను వివరించారు. మైనార్టీ బంధు పథకం, మైనార్టీ గురుకుల పాఠశాలల ఏర్పాటు, మైనార్టీ ఉపకారవేతనాలు తదితర కార్యక్రమాలను చేపట్టిన బిఅర్ఎస్ ప్రభుత్వానికి భాటసగా నిలువాలన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఇలియాస్, మాజీ కౌన్సిలర్ మాజీద్, జాని, మైనార్టీ నాయకులు ఫహీమోద్దీన్, హబీబ్, ఖలీల్, గయాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుని పిల్లలకు ఆర్థిక సహాయం అందజేత

*పెద్దవూర, నవంబర్ 10 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో సిద్ధార్థ పాఠశాలలో చదివిన విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన తాళ్ల వెంకటయ్య పిల్లలకు కోమండూరి శ్రీరమణ రూ.10వేలు, యసాల యాదగిరిరావు రూ.5వేలు, ఏరెడ్ల కృష్ణారెడ్డి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా రమణ మాట్లాడుతూ మేమే చదువుకునే సమయంలో మంచి విషయాలు నేర్పించి, మా క్రమశిక్షణకు తోడ్పడిన ఉపాధ్యాయుని పిల్లలకు ఆర్థిక సహాయం అందజేయడం మేము అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

## లింగమ్మ మృతదేహానికి నివాళులర్పించిన గుత్తా

*వేములపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త:*

వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన మజ్జిగపు లింగయ్మ(80) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందడం జరిగింది. విష యం తెలుసుకున్న తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, జడ్పీటిసి ఇరుగు మంగమ్మవెంకటయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, పాలుట్ల బాబయ్య తదితరులు మృతదేహాన్ని సందర్శించి లింగమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుమారులు మజ్జిగపు సుధాకర్‌రెడ్డి, మజ్జిగపు వెంకట్‌రెడ్డి, శెట్టిపాలెం, కుక్కడం గ్రామపంచాయతీ సర్పంచ్‌లు మజ్జిగపు పద్మ, అలుగుబెల్లి గోవిందారెడ్డిలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్టా మల్లేష్‌గౌడ్, సహకార సంఘం మాజీ చైర్మన్ కాట్రగడ్డ గోపాల్‌రావు, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, చెర్కుపల్లి సుమన్, నాగవెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మాదాపూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్‌లోకి చేరిక

తుర్కపల్లి (ప్రభాతవార్త):



తుర్కపల్లి యవకుల మహేష్, లింగంపల్లి ప్రసాద్, లోకుల వర్ధయ్య, ఎడుముల యాదగిరి, దండు యాదగిరి, శ్రీరాం రమేష్, బెడిద పరిసరాములు, సారా బిక్షపతి, వెంకటేష్, బద్రి అశోక్, జూపల్లి శేఖర్‌లు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వీ నిఖిల్ ఆధ్వర్యంలో డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేంద్రరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి శుక్రవారం చేరారు. ఈ కార్యక్రమంలో రైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్ యాదవ్, ఏఎంసీ డైరెక్టర్ చింతపండు చంద్రమౌళి, మండల యూత్ ప్రెసిడెంట్ జిలిగామ కృష్ణ, ఉపసర్పంచ్ సీతరాజు, వార్డ్ మెంబర్ సిద్ధంకి మహేష్, మండల ఉపాధ్యక్షుడు పనిగట్ల రాజనర్సయ్య పాల్గొన్నారు.

## యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గౌటే సాయికి సన్మానం

రాజాపేట (ప్రభాతవార్త):



ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా శుక్రవారం రాజాపేట పట్టణ శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ.. తనకు అవకాశం ఇచ్చిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి రాజాపేట మండల నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ తనికిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోసం పార్టీ కోసం అహర్నిశలు సైనికుని వలె పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు బెడిద వీరేశం, మండల ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేష, మండల ఉపాధ్యక్షులు జస్వంత్, మండల సీనియర్ నాయకులు కూతురు లింగం, మార్కెట్ మాజీ డైరెక్టర్ గుర్రం నరసింహులు, మండల ప్రధాన కార్యదర్శి రేగు సిద్దులు, మండల యువజన నాయకుడు ఎర్రగోకుల రాజు, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గజ్జల రాజు, గుర్రం బాబు, సటు సిద్ధులు, గౌటే శ్రీను, దోమల పాండు, ఆడెపు శేఖర్, మరిపడ్ల శ్రీను పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌటే సాయిని శాలువాతో సత్కరించి అభినందించారు.

## ఆలేరు అభివృద్ధి ప్రధాత సునీతమ్మకు మరో అవకాశం కల్పించండి

రాజాపేట (ప్రభాతవార్త):



తెలంగాణ సాధన కోసం ఎన్నో ఒడిదుడుకులని ఎదుర్కొని తెలంగాణ ఏర్పాటు తర్వాత ఈ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో రెండు పర్యాయాలు శాసనసభ్యులుగా గెలుపొంది అహర్నిశలు కృషి చేసిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి హ్యాట్రిక అవకాశాన్ని కల్పించాలని రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓటర్లను రాజాపేట మండల యువజన బీఆర్ఎస్ అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ అభ్యర్థించారు. ఈ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తున్న సునీతమ్మకు మరోసారి అవకాశం ఇస్తేనే ఆలేరు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రఘునాథపురం గ్రామ ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు కొండం రాజు, మాజీ సర్పంచులు గుర్రం సిద్దిరాములు, రామిల్ల నరేందర్, సీనియర్ నాయకులు కటకం వెంకటేశం, చెన్న నర్సింగరావు, నల్ల అశోక్, కటకం చిన్న వెంకటేష్, భోగ రాజు, రాసూరు నరసయ్య, యువ నాయకులు నవీన్, రాజు, తండా సిద్దులు, వెంకటేష్, అక్షయ్, కార్తిక్, వెంకటేష్, నాగరాజు, క పృథ్వీ, ఉపేందర్, సాయి, మిరాల ప్రశాంత్, తుంగ స్వామి పాల్గొన్నారు.

## పాస్టర్ల ఫెల్లోషి అభివృద్ధికి కృషి చేయాలి

పెన్‌పహాడ్, నవంబర్ 10, ప్రభాతవార్త:




మండల పాస్టర్ల పెల్లోషిఫ్ అభివృద్ధికి ప్రతి ఒక్క పాస్టర్ కృషి చేయాలిన మండల పాస్టర్ల సంఘం అధ్యక్షులు పేరాల రాజారత్నం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామంలోని ఆలివ్ ప్రేయర్ చర్చిలో పాస్టర్ వంపు ఫిలిప్ అధ్యక్షతన మండల పాస్టర్ పెలోషిప్ మీటింగ్ ఘనంగా జరిగింది. ఈ మీటింగ్‌లో రాజారత్నం పాల్గొని ప్రతి పాస్టర్ ఎలాంటి ప్రలోబాలకు లొంగకుండా పెలోషిప్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు గుగులోతు రవి నాయక్, సహాయ కార్యదర్శి కిన్నెర ఇమ్మానియేల్, కోశాధికారి గంటేపంగు ఇమ్మానియేల్, బర్మావత్ రాములునాయక్, బర్మావత్ సైదానాయక్, బొల్లేద్దు దయాకర్, కొండేటి లాజర్, ఎల్ లాజర్, మీడియా కన్వీనర్ మామిడి క్రిస్టాఫర్, జాన్ మండల పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## సంకినేని నామినేషన్‌కు తరలివెళ్లిన బిజెపి శ్రేణులు

పెన్‌పహాడ్, నవంబర్ 10, ప్రభాతవార్త:



బిజెపి పార్టీ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు నామినేషన్ వేస్తున్న సందర్భంగా మండలం నుండి శుక్రవారం మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి మధు ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుండి బారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు సంకినేని గెలుపు కోరుకుంటున్నారని ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. తరలివెల్లిన వారిలో మండల మహిళా అధ్యక్షులు మామిడి సంధ్య, నాయకులు మామిడి శ్రీనివాస్, మామిడి కృష్ణయ్య, సురభి, లక్ష్మయ్య, సురబి హరిక్రిష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరులో ప్రశాంతంగా ముగిసిన నామినేషన్ల ఘట్టం

ఆలేరు, నవంబర్ 10, ప్రభాతవార్త:




ఆలేరు నియోజకవర్గానికి సంబంధించిన నామినేషన్ల ఘట్టం ప్రశాంతంగా ముగిసింది. ఈ నెల 8 నుంచి నామపత్రాలు దాఖలు ప్రక్రియ ప్రారంబం కాగా శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు ముగిసింది. మొత్తం 31 మంది అభ్యర్థులు, 13 సెట్లు నామపత్రాలు దాఖలు అయ్యాయి. నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా యాదాద్రి ఏసీపీ 12. శివారెడ్డి ఎన్నికల నిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా నామినేషన్ల ప్రక్రియ ముగిసింది.

## రాజాపేటలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

రాజాపేట (ప్రభాతవార్త):

రాజాపేట మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం ఆధ్వర్యంలో నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని కోరారు.

# సూర్యాపేట వార్త

## ఆలేరులో భాజపాదే గెలుపు

ఆలేరు, నవంబర్ 10, ప్రభాతవార్త:



ఆలేరులో ఈసారి భాజపా గెలుపు తథ్యమని బాజపా జాతీయ కమిటీ సభ్యులు సోము వీర్రాజు అన్నారు. బాజపా అబ్యర్థిగా పదాల శ్రీనివాస్ నామినేషన్ వేసిన సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ కాంగ్రెస్, బారాసలు కుటుంబ పార్టీలని, అవినీతి ఆయా పార్టీల నైజమని అన్నారు. నిజాయితీగా, నిబద్ధతతో పనిచేసే ఏకైక పార్టీ బాజపాయేనని అన్నారు. యువత చూపంతా బాజపావైపే ఉందన్నారు. సమర్ధవంతైన పాలన కోసం ప్రజలు బాజపాను ఆశీర్వదించాల్సిన సమయం ఆసన్న మైందన్నారు. మరోసారి మాయమాటలు, ఆర్బాటపు ప్రచారాలతో అధికారంలోకి రావాలనుకుంటున్న బారాస ఆశలను ప్రజలు వమ్ము చేస్తారన్నారు. కాంగ్రెస్ అభివృద్ధి సాధ్యమయ్యే పని కాదన్నారు. నామినేషన్ సందర్భంగా ఎఎన్ఆర్ గార్డెన్స్ నుంచి వివేకానంద చౌరస్తా వరకు సాగిన బైక్ ర్యాలీలో వేలాది మంది యువకులు పాల్గొన్నారు. పట్టణ వీదుల్లో సైతం బైక్ ర్యాలిని సాగించారు. మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, పార్టీ జిల్లా అద్యక్షులు పీవీ శ్యామ సుందర్‌రావు, రాఘవులు నరేందర్, చిరిగె శ్రీనివాస్, దూసరి రాఘవేంద్ర, మిట్టపల్లి బాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు మండల వడ్డెర సంఘం మండల అధ్యక్షులు మర్ల సత్తయ్య

ఆలేరు, నవంబర్ 10, ప్రభాతవార్త:



ఆలేరు పట్టణ కేంద్రంలోని దంతిని సోమిరెడ్డి గార్డెన్‌లో రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు శివరాత్రి అయిల మల్లు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి సురేష్, అధ్యక్షతన నూతన కమిటీ శుక్రవారం ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులుగా మర్ల సత్తయ్య, మండల ఉపాధ్యక్షులు కస్తూరి యాదగిరి, ప్రధాన కార్యదర్శి వల్లపు ఎల్లయ్య, మండల కార్యదర్శి అలకుంట్ల సుధాకర్, కార్యదర్శి దండ్ల అరవింద్, కోశాధికారి దండుగల శ్రవణ్, కార్యదర్శి పరుశరాములు, యూత్ అధ్యక్షులు ఓర్స కళ్యాణ్, పట్టణ అధ్యక్షులు దండుగల యాదగిరి, యూత్ అధ్యక్షులు వల్లపు క్రాంతి, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు సోమన్న తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్, రాష్ట్ర కార్మిక శాఖ అధ్యక్షులు కరుణాకర్, జిల్లా వైస్ చైర్మన్ వల్లపు రమేష్, జిల్లా కార్యదర్శి దండ్ల శ్రీను, జిల్లా యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గండికోట సంతోష్, కొమ్మరాజుల అశోక్, ఉప్పలయ్య, నర్సింలు సత్తయ్య, నర్సయ్య, మల్లయ్య, లక్ష్మీ, రజిత, యాదగిరి, బాలయ్య, యాదగిరి, దాసు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓపిఓలకు శిక్షణా కార్యక్రమం

మోతనకల్, నవంబర్ 10, ప్రభాతవార్త:



ఈ నెల 30న జరగనున్న శాసనసభ ఎన్నికల నిర్వహణకు హాజరయ్యే నూతనకల్, మద్దిరాల మండలాల ఉపాధ్యాయులకు శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి రాములు నాయక్ హాజరై మాట్లాడుతూ శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులందరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు తమ డ్యూటీని ఎలాంటి అవతవకలు లేకుండా ప్రశాంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ రవీంద్రబాబు, మేడిపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బీజేపీ అభ్యర్థి గెలుపును కాంక్షిస్తూ నాయకుల ప్రచారం

**మోత్కూరు ప్రభాతవార్త:**
తుంగతుర్తి అసెంబ్లీ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం రామచంద్రయ్యని గెలిపించాలని కోరుతూ శుక్రవారం కొత్త బస్టాండ్ మెయిన్ రోడ్డు వెంబడి బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు గురించి తెలియపరుస్తూ అవినీతిని వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా పని చేస్తూ దేశ సంక్షేమం కోసం బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో బడుగు బలహీన వర్గాలకు రాజకీయ పాత నిత్యం కల్పించే ఏకైక పార్టీ బీజేపీ పార్టీ అని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి గౌరి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, ప్రధాన కార్యదర్శి మరాఠీ అంజయ్య, ఉపాధ్యక్షులు ఆరే శ్రీనివాస్, ఎడ్ల రాము, చేకూరి మల్లేశం,



బత్తుల యాదగిరి, పోల్కం శివ, జినుకల దశరథ, నెల్లికొండ మచ్చగిరి, చంద్రమౌళి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యర్థి ఎవరైనా ప్రజలంతా గాధరికిషోర్ వైపే

**మోత్కూరు ప్రభాతవార్త:**
మోత్కూర్ మున్సిపాలిటీలోని 6వ వార్డు 11వ బూత్‌లో డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ గెలుపు కోసం ఇంటి ఇంటి ప్రచారంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకుబ్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని, మాట్లాడుతూ.. గత 10 సంవత్సరాల కాలంలో తుంగతుర్తి నియోజకవర్గాన్ని గత పాలకులు చేయలేని అభివృద్ధి చేస్తూ పార్టీలకు అతీతంగా అందరినీ కలుపుకుంటూ ముందుకు సాగుతున్న గాదరి కిశోర్ కుమార్‌ని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, కౌన్సిలర్ వనం స్వామి, వార్డు అధ్యక్షులు కొనతం మహేందర్ రెడ్డి, గజ్జి మల్లేష్, కొనతం జాన్ రెడ్డి, కొనతం లింగ



రెడ్డి, బద్దం సంజీవ రెడ్డి, చేకూరి మచ్చాగిరి, గజ్జి రాములు, అవుల నర్సింహ, గజ్జి స్వామి, మామిడి కృష్ణారెడ్డి, గజ్జి గంగయ్య, కొనతం అంజి రెడ్డి, కానుకు నర్సింహ, కన్నెబోయిన పరమేష్, కన్నెబోయిన గిరి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థి కిషోర్ విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం

**మోత్కూరు ప్రభాతవార్త:**
మోత్కూరు మున్సిపాలిటీ 9వ వార్డులో శుక్రవారం తుంగతుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ హ్యాట్రిక్ విజయం కోసం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లు గీత కార్మికుడు చాపల మల్లయ్య మాట్లాడుతూ.. కారు గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రి కేసీఆర్, ఎంఎల్ఏ గాదరి కిశోర్ కుమార్‌లకు హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను, బీఆర్ఎస్ మేనిఫెస్టో తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా సభ్యులు జంగ శ్రీను, గ్రంధాలయ చైర్మన్ కోమటి మత్స్యగిరి, వార్డు కన్వీనర్ అవిశెట్టి



స్వామి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు జంగ సతీశ్, నాయకులు జంగ నర్సయ్య, బోయిని యాకయ్య, అవిశెట్టి కొమురయ్య, అవిశెట్టి వెంకన్న, కొప్పుల మధుకర్ రెడ్డి, కోమటి లింగయ్య, పురుగుల నాగరాజు, రమేష్ తదితరులు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరికలు

**మోత్కూరు ప్రభాతవార్త:**
మోత్కూర్ మండలం పనకబండ గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఉపసర్పంచ్ వార్డు మెంబర్స్‌తో పాటు 42 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి యాదాద్రి జిల్లా కానంరగెస్ అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో ఉపసర్పంచ్ ముక్కముల సోమేష్, బత్తిని పెద్ద గోపాల్, నకిరేకంటి రామనర్సయ్య, సుదగాని రఘు, కారుపోతుల చంద్రయ్య, లోతుకుంట దేగయ్య, బుషిపాక భూపాల్, బత్తిని శీను, లోతుకుంట కుమార్, బండారు పాపయ్య, వడ్డేపల్లి ముత్యాలు, దేవసరి సురేష్, రాపోలు రాజు, రాపోలు



అంజయ్య, బోటిక మధు, బట్టు స్వామి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి, ఎల్లంల సంజీవ రెడ్డి, పైళ్ల నర్సిరెడ్డి, బత్తిని ధర్మయ్య, తండా సత్తయ్య, కెమిడి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్‌టిఎస్ సంఘానికి రాజీనామా చేసిన మండల అధ్యక్షుడు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**
తుర్కపల్లి మండలం ఎంఆర్ పిఎస్‌టిఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు మండల అధ్యక్షుడు జేరుప ోతుల గిరి శుక్రవారం తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. ఎ మ్మా ర్పీ ఎస్టిఎ స్



రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ గత తొమ్మిది సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్టిఎస్ ఆధ్వర్యంలో మాదిగ జాతికి ఏమి చేయకుండా, సంఘమును మాదిగ జాతిని తప్పుతో పట్టిస్తూ వాని సొంత ప్రయోజనాలకే జాతిని సంఘాన్ని వాడుకుంటున్నాడని, అలాగే డప్పు, చెప్పు, పెన్షన్ అయితేనేమి, వశీకరణ అంశం అయితే నేమి, విద్యార్థులకు మాదిగ సాంఘిక సంక్షేమ యూనివర్సిటీ సాధించకుండా ఇట్టి అంశాలను మరుగున పడేస్తూ కాలయాపన చేస్తున్న వంగపల్లి శ్రీనివాస్ వైఖరి నచ్చక రాజీనామా చేస్తున్నట్టు ఇట్టి రాజీనామాను జిల్లా అధికార ప్రతినిధి భూషి మహేష్ కు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు పాంగుల మొగులయ్య, మండల ప్రధాన కార్యదర్శి పల్లెపాటి బాల సరసింహ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన నమిల ముదిరాజులు

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండలం నమిల బీఆర్ఎస్ పార్టీ ముదిరాజ్ సంఘం నాయకులు పులి చంద్రమౌళి, గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి.యాకుబ్, సెక్రెటరీ జనరల్ సిద్ధులు, యూత్ అధ్యక్షులు మన్నే ప్రభాకర్, నీల నరసింహుల ఆధ్వర్యంలో శుక్రవారం 145 మంది ముదిరాజ్ సంఘం నాయకులు పండుగ వెంకటయ్య, బోయిని తిరుపతి, పులి సాయిలు, పులి రమేష్, పండగ కృష్ణయ్య, పండగ సత్తయ్య, వెంకటయ్య, పులి లక్ష్మయ్య, పులి పరుశురాములు, నీల సిద్ధులు, నీల వెంకట నరసయ్య, యూత్ నాయకులు పులి హనుమంతు, రాజు, నీల రాజు, చింతల బాబు, చింతల కనకయ్య, చింతల పరమేష్ తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బోయిని బాబు, పండుగ నరసింహులు పాల్గొన్నారు.




## పతి గెలుపును కాంక్షిస్తూ సతి విస్తృత ప్రచారం

**మోటకొండూర్, ప్రభాతవార్త :**
మోటకొండూర్ మండలం కేంద్రంలో బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత శుక్రవారం ప్రచారం నిర్వహించారు. తన భర్త గెలుపు కోసం ప్రతి గడప తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో అనేక రకాల సేవా కార్యక్రమాలు చేయడంతో ప్రజలు ప్రతి గడపకు ఘన స్వాగతం పలుకుతున్నట్లు బీర్ల అనిత తెలిపారు. చేతి గుర్తుకు ఓటు వేసి ఐలయ్యను గెలిపించాలని ఆమె కోరారు. మార్పు కోసం ఆలేరు నియోజకవర్గ ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం


**భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :**
పోచంపల్లి పోలీస్ స్టేషన్ మండల పరిధిలోని జలాల్‌పూర్ గ్రామ శివారు ప్రాంతం, చెట్ల పొదలలో గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యమైంది. ఈ మేరకు సంఘటన స్థలానికి చేరుకుని పోలీసులు మృతుడికి వయస్సు 30 నుండి 40



సంవత్సరాలలోపు ఉంటుందని అంచనా వేశారు. శరీరంపై జెన్జమ్ ఉందని, మృతుడు బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్, బ్రౌన్ కలర్ బెల్ట్, తలపై చిన్న చిన్న వెంట్రుకలు కలవని గుర్తించారు. ఎత్తు 5.8 అడుగులు ఉన్నట్లు వెల్లడించారు. ఈ మృతదేహం కుళ్ళిన స్థితిలో ఉంది. కాగా ఇట్టి విషయంపై పోచంపల్లి ఎస్సై విక్రమ్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## చివరి రోజున భువనగిరికి ఏడుగురు నామినేషన్లు దాఖలు

**భువనగిరి ప్రభాతవార్త:**



ఎన్నికల నామినేషన్ల చివరి రోజున భువనగిరి సెగ్మెంట్‌కు ఏడుగురు అభ్యర్థులు వివిధ పార్టీల నుండి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. బీజేపీ అభ్యర్థిగా గూడూరు నారాయణ రెడ్డి ఆ పార్టీ నాయకులు ఎస్సీ సెల్ జాతీయ నాయకులు వేముల అశోక్, కౌన్సిలర్ మాయ దశరథ, రాష్ట్ర నాయకులు పాశం భాస్కర్, నల్ల నర్సింగరావులతో కలిసి నామినేషన్ పత్రాలు అందజేశారు.

## అడ్డగూడూరులో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**
రానున్న అసెంబ్లీ ఎన్నికల దృశ్యా అడ్డగూడూరు పోలీసులు శుక్రవారం సాయంత్రం మండల కేంద్రంలో సీఐఎస్ఎఫ్ బలగాలతో ఎస్ఐ నాగరాజ్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రామన్నపేట సిఐ మోతి రామ్ మాట్లాడుతూ.. ఎన్ని కలు



ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పక్షాలు, ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో ఎమ్మార్వో శేషగిరి, మోత్కూర్, వలిగొండ, ఆత్మకూరు ఎస్ఐలు, సెంట్రల్ ఫోర్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మేనిఫెస్టోలో పారా మెడికల్ శిక్షణ చేర్చాలని ఎంపికి వినతి

*హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 10 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్‌ఎంపి, పిఎంపిలకు పారా మెడికల్ శిక్షణ అందించుట విషయం పొందుపరచాలని హుజూర్‌నగర్ డివిజన్ రూరల్ ఆర్‌ఎంపి, పిఎంపి అనుభవ వైద్యుల అధ్యక్షులు ఎస్‌కె.మన్సూర్ అలీ హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మన్సూర్ అలీ మాట్లాడుతూ 2009లో కాంగ్రెస్ ప్రభుత్వహయాంలో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి అప్పటి బడ్జెట్‌లో రూ.4.32 కోట్లు కేటాయించి శిక్షణ ప్రారంభించారని చెప్పారు. 2011లో ఆ శిక్షణ నిలిపివేసిందని తెలిపారు. 2014 ఎన్నికల్లో టిఆర్‌ఎస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఆర్‌ఎంపి, పిఎంపి శిక్షణ అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి మాట మరిచిందన్నారు. ఈసారి కాంగ్రెస్ మేనిఫెస్టోలో గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలందిస్తున్న ఆర్‌ఎంపి, పిఎంపిలకు శిక్షణ ఇచ్చి పల్లె, పట్టణ దవాఖానాల్లో ఉద్యోగాలు కల్పించే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఆర్‌ఎంపి, పిఎంపిలు గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు మధిర



బ్రహ్మారెడ్డి, లింగయ్య, జానయ్య, సిహెచ్. కోటేశ్వరరావు, బ్రహ్మం, ఎండి.ఖాజామొయినుద్దీన్, రామచంద్రయ్య, ప్రకాశ్, జానిమియా, వెంకటేశ్వర్లు, మీరా, రాజశేఖర్, అమీనా, కొండా శ్రీను, నర్సింహ రావు, నాగయ్య, చారి, అబ్దుల్ రహమాన్, వెంకన్న, ఖాసిం, సైదులు, మధు, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపిటిసి కౌసల్య

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 10 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోకు గతంలో హుజూర్‌నగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శాసనసభ్యులుగా ఉన్నపుడు చేసిన అభివృద్ధికి ఆకర్షితులై తిరిగి ఎమ్మెల్యేగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని గెలిపించుకోవడానికి తన వంతు కృషి చేయడానికి నేరేడుచర్ల మాజీ ఎంపిటిసి సభ్యురాలు రూపావత్ కౌసల్య బిఆర్‌ఎస్ నుండి ఆటోనగర్‌కు చెందిన మెకానిక్‌లు సోమాచారి, నాగరాజు, శ్రీను, నాజర్, అక్బర్, సైదులు, నరేందర్‌లతోపాటు 36 కుటుంబాల వారు కాంగ్రెస్ పార్టీలో చేరగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షుడు నూకలసందీప్‌రెడ్డిలు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలరు బచ్చలకూరి ప్రకాశ్, రణపంగ నాగయ్య, సిపిఐ జిల్లా కమిటి సభ్యులు ధూళిపాల ధనుంజయనాయుడు, నాయకులు పాండునాయక్, అజయ్, ఖాదర్‌ఖాన్, కిరణ్‌నాయక్, కత్తి శ్రీనివాసరెడ్డి, సైదానాయక్, మచ్చ శ్రీను, నక్క రమాదేవి, భాస్కర్‌రావు, ఖాసిం, రాంబాబు, సతీష్ తదితరులు

## బిఆర్‌ఎస్ పార్టీని ఓడించి కెసిఆర్‌ను ఫాంహౌస్‌కు పంపుదాం

### కర్నాటక ఉప ముఖ్యమంత్రి డికె.శివకుమార్

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 10 ప్రభాతవార్త*



నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బిఆర్‌ఎస్ పార్టీని చిత్తుగా ఓడించి సిఎం కెసిఆర్‌ను శాశ్వతంగా ఫాంహౌస్‌కు పంపుదామని కర్నాటక ఉప ముఖ్యమంత్రి డికె.శివకుమార్ అన్నారు. శుక్రవారం రాత్రి హుజూర్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ రోడ్ షో అనంతరం ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం అవినీతిమయంగా మారిందనడానికి మేడిగడ్డ ప్రాజెక్ట్ కుంగిపోవడమే ఉదాహరణగా చెప్పవచ్చన్నారు. నాగార్జునసాగర్ డ్యాం నిర్మించి 60 సంవత్సరాలవుతున్నా చెక్కు చెదరలేదు. మూడు సంవత్సరాలకే కాళేశ్వరం, మేడిగడ్డ ప్రాజెక్ట్ కూలిపోవడానికి సిద్ధంగా ఉందని దీనికి కారణం ప్రాజెక్ట్‌లో జరిగిన వేల కోట్లరూపాయల అవినీతే అన్నారు. కర్నాటకలో ఇచ్చిన 5 హామీలను నెరవేర్చినట్లే ఇక్కడ గెలవగానే ప్రకటించిన ఆరు హామీలను అమలు చేస్తామన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఈసారి ఎన్నికల్లో లక్షకుపైగా మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. మాజీ మంత్రి రఘువీరారెడ్డి మాట్లాడుతూ హుజూర్‌నగర్‌లో కాంగ్రెస్ హయాంలో లక్షల కోట్లతో అభివృద్ధి పనులు చేసిన ఉత్తముడిని భారీమెజార్టీతో గెలిపించాలన్నారు. తెలంగాణలో ఎన్నికలు ముగిశాక సోనియమ్మ జన్మదినం డిసెంబర్ 9న ఆరు గ్యారంటీలను అమలు చేసి తెలంగాణ ప్రజలను అభివృద్ధిలోకి తీసుకువస్తామన్నారు. ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల మద్దతు వల్ల 5సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపిగా గెలిచానని ఈసారి ఎన్నికల్లో గెలిపించి కెసిఆర్ విముక్త తెలంగాణగా మార్చుకొని కాంగ్రెస్ అభివృద్ధిలో భాగస్వాములుగా మారడం కోసం హస్తం గుర్తుపై ఓటువేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, అప్పిరెడ్డి, ఎరగాని నాగన్న, సాముల శివారెడ్డి, సిపిఐ నేత పల్లా వెంకటరెడ్డి, స్థానిక నాయకులుపాల్గొన్నారు.

## ముందస్తు దీపావళి వేడుకలు

*హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 10 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్‌లోని శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు మాట్లాడుతూ విద్యార్థులకు తమ సంస్కృతి సంప్రదాయాలను చిన్ననాటి నుండే తెలియజేయాలని ప్రతి పండుగను పాఠశాలలో జరుపుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో వచ్చి టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సంధ్య, ఉమామహేశ్వరి, ప్రేమ్‌సాగర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## ఎన్నికల వ్యయపరిశీలకులుగా ప్రమోద్‌కుమార్

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 10 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల వ్యయ పరిశీలకులుగా ప్రమోద్‌కుమార్ ఐఆర్‌ఎస్‌ను నియమించడం జరిగిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి జగదీశ్వర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. అభ్యర్థుల వ్యయమునకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే 8522996876 నెంబర్‌కు తెలియజేయగలరన్నారు. అదేవిధంగా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో 24 గంటలు అందుబాటులో ఉండే కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏమైనాఫిర్యాదులు ఉన్నట్లయితే 08683295003కు ఫోన్ చేసి తెలపగలరని ఆయన తెలిపారు.

## వైభవంగా దుర్గా స్తోత్ర పారాయణములు

*మేళ్ళచెరువు నవంబర్ 10 ప్రభాతవార్త*

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో శుక్రవారం సందర్భంగా దుర్గా సహస్రనామ స్తోత్రపారాయణములు, లలితా సహస్రనామ స్తోత్ర పారాయణములు, సహస్రనామ కుంకుమార్చనలు, అభిషేకములు, హారతులు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




## నిరుద్యోగ, మహిళ సమస్యలు పరిష్కరిస్తా

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 10 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా గెలిపిస్తే నిరుద్యోగుల, మహిళల సమస్యలు పరిష్కరిస్తానని బిజెపి హుజూర్‌నగర్ ఎమ్మెల్యేఅభ్యర్థిచల్లా శ్రీలతారెడ్డి అన్నారు. నామినేషన్ల చివరి రోజు హుజూర్‌నగర్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ వేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బిఆర్‌ఎస్ ప్రభుత్వం తమ పథకాలుగా ప్రచారం చేసుకుంటుందని విమర్శించారు. నియోజకవర్గంలో ప్రజలుమార్పు కోరుకుంటున్నారని ఈసారి హుజూర్‌నగర్‌లో బిజెపి కాషాయ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సినీనటిజీవిత, కర్నాటక ఎమ్మెల్సీ రవికుమార్, పోరెడ్డి కిశోర్‌రెడ్డి, ఈవి.రమేష్, బొబ్బా భాగ్యరెడ్డి, సరికొప్పుల నాగేశ్వరరావు, బాల వెంకటేశ్వర్లు, అంబళ్ల నరేష్‌గౌడ్, కొండా హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మొదట ఉచిత విద్యుత్ కాంగ్రెస్‌నే ఇచ్చింది

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 10 ప్రభాతవార్త*

రాష్ట్రంలోని రైతులందరికీ ఉచిత విద్యుత్ పథకం ఇచ్చిన పార్టీ కాంగ్రెసేనని హుజూర్‌నగర్ ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్‌లో నామినేషన్ వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికల తర్వాత నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ దోపిడి ఎక్కువైందన్నారు .కాంగ్రెస్‌తోపాటు ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. సిఎం కెసిఆర్ చెపుతున్న దానికి చేస్తున్న దానికి పొంతన లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మానిఫెస్టోలో పేర్కొన్న ఆరు హామీలను అమలు చేసి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈడ్పుగంటి సుబ్బారావు, దొంగరి వెంకటేశ్వర్లు, ఆదెర్ల శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్‌పిటిసి గల్లా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేద, బడుగు, మహిళ సమస్యలపై పోరాడా



*హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 10 ప్రభాతవార్త*

పేద, బడుగు వర్గాలతోపాటు మహిళ సమస్యలపై పోరాడానని ఎమ్మెల్యే ఎన్నికల్లో తనను గెలిపిస్తే హుజూర్‌నగర్ ప్రాంత సమస్యలను పరిష్కరిస్తాననిసిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మి అన్నారు. హుజూర్‌నగర్‌లో నామినేషన్ వేసిన అనంతరంఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోఉన్న పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పట్టణాలకు, గ్రామాలకు చక్కటి రహదారులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు పండించిన పంటల రక్షణ కోసం గిడ్డంగులను నిర్మిస్తానని తెలిపారు. ప్రజలందరు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటువేసి గెలిపించాలన్నారు. ఆమె వెంట పల్లా వెంకటరెడ్డి, ఇందిరాల త్రివేణి తదితరులున్నారు.

# నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామ్యూల్



తుంగతుర్తి, నవంబర్ 10 (ప్రభాతవార్త):
సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చౌరస్తా నుండి తెలంగాణ తల్లి చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం తుంగతుర్తి తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసి అనంతరం విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామ్యూల్ మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమించి తిని తినక ప్రతి పల్లె పల్లె తిరుగుతూ అందరిని మమేకం చేస్తూ ప్రతి ఒక్కరిని ఉద్యమంలో నడిపించిన ఈ గడ్డ తుంగతుర్తి గడ్డ అని నేను స్థానిక నివాసిని అన్నారు. ఉద్యమకారుణ్ణి తెలంగాణ ఏర్పాటు కోసం 14 సంవత్సరాలు కఠోర శ్రమ చేశానని తెలియజేశారు. అదేవిధంగా నాలుగు సంవత్సరాలు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా రెండు సంవత్సరాలు ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసి అందరి మన్ననలను పొందిన పేదింటి బిడ్డను నేనని తెలియజేశారు. అనంతరం బిఆర్ఎస్ ప్రభుత్వం నన్ను అవమానించిందని ఆపార్టీకి రాజీనామా చేయడం జరిగింది. తరువాత తుంగతుర్తిలో ఆత్మీయ సమ్మేళనం చేసి కాంగ్రెస్ పార్టీలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఆ కాంగ్రెస్ పార్టీ పేదింటి బిడ్డను నమ్మి నాకు టికెట్ ఇచ్చింది కాబట్టి కాంగ్రెస్ పార్టీకి జన్మజన్మల రుణపడి ఉంటానని నాకు టికెట్ కోసం అహర్నిశలు ప్రయత్నించిన వారి కోసం నేను వారికి పాదాభివందనం చేసుకుంటానని తెలియజేశారు. ఈ తుంగతుర్తి నియోజకవర్గంలో ఉద్యమకారున్ని తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమాన్ని భుజాన వేసుకొని ఉద్యమం చేసిన వాన్ని కాబట్టి తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు నన్ను ఆశీర్వదించి, గెలిపించి అసెంబ్లీకి పంపాలని అభ్యర్ధన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## సామేలు నామినేషన్ కార్యక్రమానికి బయలుదేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

శాలిగౌరారం 10 (ప్రభాతవార్త



తుంగతుర్తి నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మందుల సామెలును అధిష్ఠానం రాత్రి ప్రకటించడంతో శుక్రవారం తుంగతుర్తి నామినేషన్ వేయడానికి మందుల సామెల్ బయలుదేరారు. మందుల సామెలుకు మద్దతుగా శాలిగౌరారం మండలంలోని అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున నామినేషన్ కార్యక్రమానికి తుంగతుర్తికి బయలుదేరారు. మొదటగా అర్వపల్లిలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానానికి బయలుదేరి అక్కడ పూజ కార్యక్రమాలు ముగించుకోని అక్కడ నుండి కార్యకర్తలతో సహా తుంగతుర్తి బయలుదేరి నామినేషన్ వేశారు.

## ఆలేరు అసెంబ్లీ బరిలో శ్రీ వైష్ణవ సామాజిక వర్గం నేత

రాజాపేట (ప్రభాతవార్త):



ఆలేరు అసెంబ్లీ బరిలో శ్రీ వైష్ణవ సామాజిక వర్గానికి చెందిన నేత, సీనియర్ జర్నలిస్టు ఆరుట్ల వేణుగోపాల చార్యులు నిలిచారు. శుక్రవారం ఆలేరులో నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆయన రాజాపేటలో విలేకరులతో మాట్లాడారు. ఇప్పటివరకు శ్రీ వైష్ణవ సామాజిక వర్గం నుంచి ఎవరు పోటీ చేయకపోవడం విశేషం కాగా సీనియర్ జర్నలిస్టుగా అనేక సంవత్సరాలు యాదగిరిగుట్ట ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గం వ్యాప్తంగా వేణుగోపాలచారులు సేవలు అందించారు. అనంతరం ఆయన శ్రీ వైష్ణవ నమస్కారంలో నాయకులుగా గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా 2023 అసెంబ్లీ బారిలో తాను నిలువబోతున్నట్లు ప్రకటించారు. అనుకున్న మేరకు శుక్రవారం ఆలేరులోని రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించి అసెంబ్లీ బరిలో నిలిచారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తాను ఆలేరు అసెంబ్లీ బరిలో ఉన్నానని, తమ శ్రీ వైష్ణవ సామాజిక వర్గం నుంచి ఇంతవరకు ఎవరు లేరని అన్నారు. నాయకునిగా, సీనియర్ జర్నలిస్టుగా తనకు ఆలేరు ప్రజలకు అవకాశం కల్పించాలని ఆలేరు ప్రజల సేవలో ముందుకు సాగుతానని ఆయన అన్నారు. అభివృద్ధి కోసం తాను నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఆలేరు సమస్యలు తనకు తెలుసు అని, ప్రతి సమస్య పరిష్కారానికి పెద్ద ఎత్తున కృషి చేస్తానని, అదేవిధంగా పనిచేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆయనకు సన్నిహితులు, మిత్రులు, అభిమానులు, శ్రీ వైష్ణవ సేవ సమైక్య నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికి, అభినందించారు. నవ భారత నిర్మాణ సేవా పార్టీ తనకు బీ ఫామ్ అందజేయగా ఆ పార్టీ నుండి నామినేషన్ వేసినట్లు ఆరుట్ల వేణుగోపాల్ తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన యూత్ ప్రధాన కార్యదర్శి వీరబోయిన అనిల్

తుంగతుర్తి, నవంబర్ 10 (ప్రభాతవార్త):



మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి వీరబోయిన అనిల్, తుంగతుర్తి యూత్ పట్టణ అధ్యక్షులు వీరబోయిన సతీష్‌లు ఆపార్టీకి శుక్రవారం రాజీనామా చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవ సామాజిక వర్గానికి తుంగతుర్తి మండల వ్యాప్తంగా 1300పైగా ఓట్లు ఉన్న మాకు బిఆర్ఎస్ పార్టీలో తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు.

## సిఎం కెసిఆర్‌తోనే అభివృద్ధి

శాలిగౌరారం 10 (ప్రభాతవార్త



శాలిగౌరారం మండలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ప్రచారాన్ని నిర్వహించారు. మాదారం, ఇటుకలపహాడ్, పెరిక కొండారం, ఊట్కూరు, వల్లాల గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గాన్ని 9 సంవత్సరాలలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో పలు రంగాల్లో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెంది సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. సిఎం కెసిఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా, నన్ను ఎమ్మెల్యేగా గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ప్రతి ఇంటికి కెసిఆర్ సంక్షేమ ఫలాలు పథకాలు అందాయని చెప్పారు. రైతులకు రైతుబంధు, రైతు భీమా, రుణమాఫీ లాంటి ఎన్నో పథకాలు అందాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఈ పథకాలు మొత్తం ఏవి రావని కరెంటు కూడా మూడు గంటలే వస్తదని అన్నారు. ఈ ప్రచారంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్న, కిరణ్ యాదవ్, సర్వయ్య, శంకర్, జడ్పిటిసి రనిలా, శ్రీనివాస్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మందుల సామెల్ నామినేషన్‌కు తరలివెళ్లిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

నాగారం 10 (ప్రభాతవార్త

తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామెల్ నామినేషన్ కార్యక్రమానికి నాగారం మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల అధ్యక్షులు తొడుసు లింగయ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వెంకటపతి, నాతి వీరమల్లు, పంది శ్రీను, సోమన్న, ఉపాధ్యక్షుడు లింగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మండుల వెంకన్న, పిఏసిఎస్ డైరెక్టర్లు రావుల సత్తయ్య, అయిలయ్య, పార్టీ నాయకులు సాగర్‌రెడ్డి, కర్నాకర్, వెంకన్న, ఉప్పలయ్య, సంపత్, యాకయ్య, భాస్కర్, ఎ.వెంకన్న, సత్తయ్య, సోమయ్య, భిక్షం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన డిఎస్ఓ

శాలిగౌరారం 10 (ప్రభాతవార్త



శాలిగౌరారం గ్రామంలో వానకాలం 2023-24 సీజన్‌కు సంబంధించిన పిఏసిఎస్ సెంటర్లను పిసిసి అడ్లూరు మరియు ఏఎంసి జిల్లా పౌర సర ఫరాలఅధికారి వెంక టేశ్వ ర్లు, డిఎం సివిల్ సప్లై మేనేజర్ నాగేశ్వర రావు, డిటి జ్యోతిసంద్ర్భి ఆచారు. ఈ సందర్భంగా డిఎస్ఓ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. మార్కెట్‌లో సిసి కావడంతో ధాన్యం ఆరబోసిన రైతులు ఏ రోజుకు ఆ రోజు దగ్గర కుప్పనూర్చుకోవాలని రాశులపై పట్టాలు రైతులు భద్రతగా కప్పుకోవాలని కోరారు. ట్యాబు ఎంట్రీలు వేగవంతం చేయాలని సెంటర్ ఇన్‌చార్జిలకు సూచించారు. వీరి వెంట పిఏసిఎస్ శాలిగౌరారం సిఈఓ ఆంజనేయులు, సెంటర్ ఇన్‌చార్జిలు శంకర్, జయరాజు, ట్యాబ్ ఆపరేటర్స్ నరేష్, ఉప్పరమైన నరేష్, మహేష్, రైతులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

నేరేడుచర్లటౌన్ నవంబర్ 10 (ప్రభాతవార్త



ప్రతి పౌరుడు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధులు కోరారు. శుక్రవారం నేరే డుచ ర్లలోని న్యూ అరవింద డిగ్రీ కళాశాలలో లయన్ స్క్లబ్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఓటు హక్కుపై ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ సైదిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ ప్రతి పౌరుడు ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కువినియోగించుట తప్పనిసరి అన్నారు. అవగాహన కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షులు కర్రి వెంకట సూర్యనారాయణరెడ్డి, కళాశాల అధ్యాపకులు ప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డి, లింగారెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నా రు.

## వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నాగారం 10 (ప్రభాతవార్త

నాగారం మండల పరిధిలోని పస్తాల గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు దాదాపు 500 మంది శుక్రవారం కాంగ్రెస్ గ్రామశాఖ పార్టీ ఎంపిటిసి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో కండె ఎల్లయ్య, మాజీ ఎంపిటిసి వడ్లకొండ వెంకన్న, బిఆర్ఎస్ మాజీ గ్రామశాఖ అధ్యక్షులు వడ్లకొండ వేణు, మాజీ సర్పంచ్ అనగందుల రేణుక శ్రీనివాస్, బిఆర్ఎస్ ఉప సర్పంచ్ చిత్తలూరు రమేష్, మాజీ బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు గద్దం రాములు, బిఆర్ఎస్ మాజీ గ్రామశాఖ అధ్యక్షులు ఆకుల యాకయ్య, సొసైటీ డైరెక్టర్ బండగొర్ల ఈదప్ప, బిజెపి గ్రామశాఖ అధ్యక్షులు పల్సం సైదులు, వార్డు మెంబర్స్ జక్కి శ్రీలత లింగయ్య, అశోక్, భద్రయ్య, అబ్బయ్య, యాదయ్య, రవితో పాటు వివిధ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బండగొర్ల నరేష్, మండల నాయకులు బుక్క శీను, కండె అంజయ్య, సైదులు, వెంకటరామనర్సయ్య, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ ఏర్పాట్లు ప్రణాళికబద్ధంగా చేపట్టాలి

మహబూబాబాద్, నవంబర్10, ప్రభాతవార్త

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు జరిగే పోలింగ్ అయిన ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని టిఎస్ డబ్ల్యూఆర్ఎస్ స్కూల్లో 101 డోర్నకల్ నియోజకవర్గం, 102 మహబూబాబాద్ నియోజకవర్గంలో పోలైన ఓట్లను డిసెంబర్ 3వ తేదీన లెక్కింపుకు ప్రణాళికబద్ధంగా పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టేందుకు జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్‌జిపాటిల్‌తో కలసి పరిశీలించారు.



పోలింగ్ కేంద్రాల నుండి వచ్చే ఈవీఎంలు, వీవిప్యాట్లతో వచ్చే వాహనాల రాకపోకలను బ్యాలెట్‌బాక్సుల భద్రతతో పాటు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు, సాధారణ ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు, పోలింగ్ ఏజెంట్‌ల ఏర్పాట్లకు ఎలక్షన్ అబ్జర్వర్లు రిటర్నింగ్ అధికారులకు, సిసి కెమెరా ఏర్పాట్లు ప్రణాళిక బద్ధంగా చేపట్టాలన్నారు. అదే విధంగా మీడియా సెంటర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసి అందులో డిస్ప్లే ఏర్పాటు చేయాలని ఎప్పటికప్పుడు సమాచారం డిపిఆర్ఓకు అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలన్నారు. పాత్రికేయులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సదుపాయాలు కల్పించాలని డిపిఆర్ఓను ఆదేశించారు.

# నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

**కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎస్.షణ్ముఖ రాజన్**

**రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల ప్రక్రియ పరిశీలన**

వరంగల్ ప్రతినిధి, నవంబర్ 09, ప్రభాతవార్త

అభ్యర్థులు దాఖలు చేసే నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎస్. షణ్ముఖ రాజన్ అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ పర్వం గత శుక్రవారం ప్రారంభమై శుక్రవారం చివరి రోజు జిడబ్ల్యుఎంసిలోని 106 వరంగల్ తూర్పు రిట్నరింగ్ అధికారి కార్యాలయంలో కొనసాగుతున్న నామినేషన్‌ల ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గత శుక్రవారం నుంచి ఇప్పటి వరకు వేసిన నామినేషన్ల గురించి ఆర్ఓన అడిగి తెలుకున్నారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా జరగాలన్నారు. ఈ సందర్భంగా పరిశీలకులు ఎలక్టోరల్ పరిశీలన గదిని, నోటీసు బోర్డుపై ప్రదర్శించిన నామి నేషన్ వేసిన వివరాలు, నామినేషన్ల సహాయ కేంద్రాన్ని, అనెగ్జర్ 19, ఫార్మట్ 26 అఫిడవిట్, బ్యాంక్ ఖాతా, కుల ధ్రువీకరణ, ఫొటోలు, ఇతర నియోజక వర్గానికి చెందిన వారైతే వారి ఓటు వివరాలు తెలిపే సర్టిఫైడ్ కాపీ, అభ్యర్థి పోటీ చేసే గుర్తులు మొదలైనవి పరిశీ లించారు. నామినేషన్ సమర్పించిన అనంతరం అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించిన వివరాలు తెలియజేసే అభ్యర్థుల కరదీపిక తదితర అందించాలని, నామినేషన్‌తో పాటు అభ్యర్థి సమర్పించిన పత్రాల వివరాలను నమోదు నామినేషన్ నాటి నుంచి అభ్యర్థుల ఖర్చులను రికార్డులలో నమోదు చేయాలని, ఈ రికార్డుల నిర్వహణ ఎన్నికలు ముగిసే వరకు కొనసాగించాలని ఆదేశించారు. పార్టీలకు చెందిన వారి ఖర్చులను పార్టీ పేరుతో ఏర్పాటు చేసిన రిజిస్టర్‌లో, ఇండిపెండెంట్ అభ్యర్థులకు సంబంధించిన ఖర్చులను షాడో రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కమిషనర్ అనిస్సూర్ రషీద్, ఎఆర్ఓ మహ్మద్ ఇక్బాల్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ బిఆర్ఎస్‌లు ఒకే నాణానికి ఉన్న బొమ్మ బొరుసులాంటివి

**- కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్**

ప్రభాతవార్త- బాలసముద్రం

కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలో ఒకే నాణానికి ఉన్న బొమ్మ బొరుసులాంటివని కేంద్ర సమాచార, యువజన క్రీడా శాఖ మాత్యులు అనురాగ్ ఠాకూర్ అన్నారు. శుక్రవారం హన్మకొండ లోని భారతీయ జనతా పార్టీ మీడియా సెంటర్లో వారు మాట్లాడుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు ఒకే నాణానికి ఉన్న బొమ్మ బొరుసు లాంటవని కాంగ్రెస్ బిఆర్ఎస్ పరిపాలనని చూసినట్లయితే రెండు కూడా అవినీతిని నమ్ముతాయి కుటుంబ రాజకీయాలు చేస్తాయి. ఒకదాని వెనుక ఒకటి పెద్ద పెద్ద కుంభకోణాలకి పాల్పడు తుంటా యన్నారు. తప్పు చేసిన వారిని నరేంద్రమోడి ప్రభుత్వం వదిలిపెట్టదన్నారు. అది లిక్కర్ స్కాం అయినా ఏ కుంభకోమైన సరే జైలు ఊసలు లెక్కపెట్టవలసిందే అన్నారు. ఈ తెలంగాణ ప్రభుత్వం దళితులకు బందిస్తానని మూడెకరాల భూమి ఇస్తానని దళిత ముఖ్యమంత్రి చేస్తానని హామి ఇచ్చి 50 లక్షల కోట్లు దళితులకి గిరిజనులకి ఖర్చు పెడుతామని చెప్పి ఈ రోజు ఎవరికి ఎటువంటి మేలు చేయ కుండా ఈ ముఖ్య మంత్రి మూర్ఖంగా పరిపాలన సాగి స్తున్నా రన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట నేనే కడుతున్నానని రూపశిల్పి నేనేనని డ్రాయింగ్స్ కూడా నేనే ఇన్వాల్ అయి చేస్తున్నా నని ప్రగల్భాలు పలికిన ఈ ముఖ్య మంత్రి మేడిగడ్డ బ్యారేజ్ కృంగిపోతే మాత్రం నాకు ఎటువంటి సంబంధం లేదు అన్నట్టుగా ఉంటున్నాడన్నారు. గత ఐదు సంవత్స రాలుగా కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న రేషన్‌ని ఇంకొక ఐదు సంవత్స రాలు ఉచితంగా ఇవ్వాలని నరేంద్రమోడి నిర్ణయించడం జరిగింద న్నారు. గత తొమ్మిది సంవత్స రాలలో కేంద్ర మంత్రి 700 మెడికల్ కాలేజీలు కట్టిం చింది, 75 విమానాశ్రయాలు, 25 ఏమ్స్ కాలేజీలు, భారతదేశం ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద మెట్రో రైలు వ్యవస్థ కలిగి ఉన్నాము. గత తొమ్మిది సంవత్స రాలలో కేంద్ర ప్రభుత్వం ఎన్నో విజయవంతమైన కార్యక్రమాలు చేపట్టిందన్నారు. విలేకరులకు అడిగిన ప్రశ్నలకి సమ్యాధానం ఇస్తూ, ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 సీట్లలో కనసీం 8 సీట్లు కైవసం చేసుకుంటామని తెలంగాణలో అధికారాన్ని చేపట్టేందుకు అవసరమైన స్థానాలని భారతీయ జనతా ఆర్టీ గెలుచుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ, వరంగల్ పార్లమెంట్ ప్రభారి మురళీధర్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు సదానందంగౌడ్, సంతోష్‌రెడ్డి, మీడియ సెంటర్ ఇంచార్జి మాచర్ల కుమార్‌స్వామి, కార్పొరేటర్ వసంత, భరత్‌గౌడ్, మహేందర్‌రెడ్డి, విజయలక్ష్మి, మధు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వాడుకోవాలి

**-కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి**

**-గ్రామాల్లో ఎన్నికల అవగాహనపై సదస్సు**

మల్హర్‌రావు, నవంబర్ 10, ప్రభాతవార్త

ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వాడుకోవాలని కాటారం డిఎస్పీ గడ్డం రామ్మో హన్ రెడ్డి అన్నారు. మండలంలోని నాచారం, అన్సాన్‌పల్లి గ్రామాలలో ప్రజలకు ఎన్నికల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వాడుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు గురి కాకూడదని, ఇలాంటి గొడవలు చేయకుండా శాంతిభద్రతలకు భంగం కల్గకుండా ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించు కోవాలని సూచించారు. ఏదైనా గొడవలు జరిగినట్లయితే పోలీసులు చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని ప్రజలను హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు, కొయ్యూర్ ఎస్ఐ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.



# ఎన్నికల పోలీస్ పరిశీలకున్ని కలసిన జిల్లా ఎస్పి

మహబూబాబాద్, నవంబర్10, ప్రభాతవార్త



రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లాకు చేరుకున్న ఎన్నికల పరిశీలకులు ఆకాష్‌తోమర్‌ను స్థానిక విశ్రాంతి భవనంలో జిల్లా ఎస్పి సంగ్రామ్ సింగ్ జిపాటిల్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అంద జేశారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికలు నిర్వహించడానికి తీసుకుంటున్న ముందస్తు చర్యలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, జిల్లా భౌగోళిక పరిస్థితులు, ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులు భద్రతా పరంగా తీసుకుంటున్న అంశాలను జిల్లా ఎస్పి ఆయనకు వివరించారు.

# ఎన్నికల పరిశీలకులను కలసిన కలెక్టర్

మహబూబాబాద్, నవంబర్10, ప్రభాతవార్త



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మహబూబాబాద్‌కు చేరుకున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు ఇరా సంఘాల్, పోలీస్ పరిశీలకులు ఆకాష్‌తోమర్, ఎక్స్‌పెండేచర్ పరిశీలకులు బాబురాయలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక కలసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లు తీసుకుంటున్న చర్యలపై వారికి వివరించారు. కలెక్టర్ వెంట ఎస్పి సంగ్రామ్‌సింగ్‌జి పాటిల్ ఉన్నారు.

# ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ అబ్జర్వర్

నర్సంపేట, నవంబర్ 10, ప్రభాతవార్త




భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలీస్ అబ్జర్వర్ రాజేష్‌కుమార్ ఐపీఎస్ 2014 బ్యాచ్ నర్సంపేట ఆరో కార్యాలయాన్ని మార్కెట్ యార్డులోని స్ట్రాంగ్ రూమును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరో కార్యాలయం తనిఖీలో భాగంగా నర్సంపేట రిటర్నింగ్ అధికారికి కృష్ణవేణి పోలీస్ అబ్జర్వర్‌కు స్వాగతం పలికారు. స్ట్రాంగ్ రూం నిర్వాహణపైన ఆరోకి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎసిపి తిరుమల్, నర్సంపేట ఏఆర్వో విశ్వప్రసాద్, సిఐలు కిషన్ రవీందర్, సంబంధిత అధికారులు వారి వెంట ఉన్నారు.

# పశ్చిమ బిఆర్ఎస్ అభ్యర్థిగా దాస్యం నామినేషన్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ స్థానానికి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ శుక్రవారం నామినేషన్ వేశారు. హనుమకొండలోని రెవెన్యూ అధికారి కార్యాలయంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ తన నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారి ఎల్ రమేష్‌కు మేయర్ గుండు సుధారాణి, కూడా ఛైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, మాజీ కూడా ఛైర్మన్ యాదవరెడ్డితో కలిసి నామినేషన్ పత్రాన్ని సమర్పించారు.



# పూర్తయిన నామినేషన్ల ప్రక్రియ




**భువనగిరి నియోజకవర్గానికి 29 మంది అభ్యర్థులు, 44 నామినేషన్ సెట్స్**

**ఆలేరు నియోజకవర్గానికి 31 మంది అభ్యర్థులు, 49 నామినేషన్ సెట్స్**

**13న నామినేషన్ల పరిశీలన, 15న నామినేషన్ల ఉపసంహారణ**

**ప్రతి అభ్యర్థి ఎన్నికల ఖర్చు రూ.40 లక్షలలోపు**

**విలేకరుల సమావేశంఒల కలెక్టర్ హనుమంతు జండగి**

**భువనగిరి ప్రభాతవార్త :** ఈనెల 30వ తేదీ పోలింగ్ రోజున అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే ప్రజలను కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధారణ ఎన్నికలు 2023 పురస్కరించుకొని శుక్రవారం కలెక్టరేటు కార్యాలయంలో మీడియా సిబ్బందితో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన ఎన్నికల నిర్వహన ఏర్పాట్లను వివరించారు. భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి నామినేషన్స్ చివరి రోజైన శుక్రవారం వరకు 29 మంది అభ్యర్థులు 44 సెట్స్ వేశారని, ఆలేరు నియోజకవర్గానికి సంబంధించి 31 మంది అభ్యర్థులు 49 నామినేషన్ సెట్స్ వేశారని తెలిపారు. వీటిపై ఈనెల 13న రిటర్నింగ్ అధికారి కార్యాలయాలలో పరిశీలన జరుగుతుందని, 15న సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్స్ ఉపసంహరణకు సమయమని తెలిపారు. ప్రతి అభ్యర్థికి ఎన్నికల ఖర్చు 40 లక్షలలోపు ఉంటుందని, ఎన్నికల ఖర్చు వివరాల నమోదు కోసం అసిస్టెంట్ ఎక్స్పెండీచర్ అబ్జర్వర్స్, అకౌంటింగ్ టీములు, వీడియో సర్వైలెన్స్ టీములు, వీడియో వివింగ్ టీములు, ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు ఈనెల 9 నుండి క్షేత్రస్థాయిలో ఎన్నిల నియమావళిని పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రపజలు ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను సీ-విజిల్ యాప్ ద్వారా నమోదు చేయవచ్చునని, ఇప్పటి వరకు 39 ఫిర్యాదులు నమోదు అయ్యాయని, వీటిలో 16 ఫిర్యాదులు ప్రజలు టెస్టింగ్ కోసం చేశారని, 2 ఫిర్యాదులు పోచంపల్లి గోదాము గురించి వచ్చినాయని, వాటిని పరిష్కరించడం జరిగిందని, మిగతా ఫిర్యాదులు ప్రచార ఫ్లెక్సీలు, పోస్టర్‌పై వచ్చాయని, వాటిని పరిష్కరించడం జరిగిందని తెలిపారు. సి-విజిల్ యాప్ గ్రామ స్థాయిలో అందరికీ అవగాహన కలిగేలా ప్రచారం చేస్తున్నామని, ఎన్నికలల్ నిబంధనలు ఉల్లంఘనకు సంబంధించి యాప్ డౌన్ లోడ్ చేసుకొని ఫోటో పంపించితే వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మీడియా ద్వారా ప్రజలను ఓటర్లను కోరేదేమిటంటే మీరు సి-విజిల్ యాప్ వినియోగించాలని, తద్వారా ఎన్నికలను పారదర్శక పూర్వకంగా జరిగేందుకు సహకారం అందించాలని కోరారు. దీనితోపాటు 1950 ద్వారా కూడా ఫిర్యాదులు చేయవచ్చునని, శుక్రవారం వరకు 123 ఫిర్యాదులు అందాయని, వీటిలో చాలా వరకు సందేహాలు వ్యక్తం చేశారని, వారికి సరైన సలహాలు అందించడం, సంబంధిత పరిష్కారాలను తెలుపడం, సంబంధిత రిటర్నింగ్ అధికారులకు వాటి ఫైనల్ ఓటరు జాబితా పబ్లిష్ జరిగిందని, 11, 108 మంది ఓటర్లు పెరిగారని, భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి 2,86,941 ఓటర్లు ఉన్నారని, ఇందులో 18 నుండి 19 సంవత్సరాల వయస్సు గల 3431 మంది యువ ఓటర్లు కలిశారని తెలిపారు. ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, జిల్లాలో ఇప్పటి వరకు 3,30,58,000 నగదును జప్తు చేయడం జరిగిందని, 5 కిలోల బంగారం, 7 కిలోల వెండి, 2 కిలోల గంజాయిని సీజ్ చేయడం జరిగిందని, ఒక లక్షా 11 వేల లీటర్ల అక్రమ రవాణా మద్యాన్ని పట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఇందుకు సంబంధించి 74 దరఖాస్తులు వచ్చాయని, వీటిఒల 73 దరఖాస్తు లను క్లియర్ చేయడం జరిగిందని తెలిపారు. ఒక కేసులో పది లక్షలకు పైగా నగదు ఉన్నందున ఐటీ శాఖ వారికి తెలుపడం జరిగిందని అన్నారు. సువిధ ద్వారా అనుమతులు పొందవచ్చునని, ఇచ్చిన అనుమతు లకు సంబంధించి సభలు, ర్యాలీలు, సమావేశాలను వివిధ టీములు పర్యవేక్షిస్తాయని తెలిపారు. జిల్లాలో ఎన్నికల పర్యవేక్షణకు సివన్ మహేశ్వరన్ సీనియర్ ఐఎస్ అధికారి సాధారణ పరిశీలకులుగా వచ్చారని, వారికి కూడా ఫిర్యాదులు అందించవచ్చునని, ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు కలెక్టరేటులోని స్టేట్ ఛాంబర్‌లో వారు ఫిర్యాదుల స్వీకరణకు అందుబాటులో ఉంటారని, అలాగే ఎక్స్పెండీచర్ అబ్జర్వర్‌గా సీనియర్ డిఫెన్స్ అధికారి రాకేష్‌కుమార్ కూడా పర్యవేక్షిస్తారని తెలిపారు. అలాగే పోలీసు అబ్జర్వర్ కూడా ఎన్నికలను పరిశీలిస్తారని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణలో పాల్గొంటున్న 13 అత్యవసర విభాగాలకు చెందిన సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరిగిందని, అలాగే ఆలేరు నియోజకవర్గానికి సంబంధించి 80 సంవత్స రాలు పైబడిన 159 సీనియర్ సిటిజన్స్, 132 మంది దివ్యాంగులకు 12డి ఫామ్ ద్వారా వారికి ఎన్నికల నిబంధనల మేరకు ఇంటి వద్దనే ఓటు వేయడం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 30న పోలింగ్ రోజున ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని, ప్రజాస్వామ్య పండుగైన ఎన్నికలలో మీ వంతు భాగస్వామ్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు పాల్గొన్నారు.

## జిల్లాకు చేరుకున్న ఎన్నికల పరిశీలకులు



స్వాగతం పలికిన జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్,ఎస్.పి

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ :** నల్గొండ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలకోసం భారత ఎన్నికల కమిషన్ నియమించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు జిల్లాకు చేరుకున్నారు. 86-దేవరకొండ(ఎస్.టి), 87-నాగార్జున సాగర్ నియోజకవర్గాలకు సంబంధించి సాధారణ పరిశీలకులు అర్.కన్నన్,ఐఎఎస్, 88 - మిర్యాలగూడ,92- నల్గొండ నియోజకవర్గాలకు సాధారణ పరిశీలకులు అవినాష్ చంపావత్,ఐఎఎస్,, 93-మునుగోడ్,95- నకిరేకల్ నియోజకవర్గాలకు కె.బాల సుబ్రహ్మణ్యం,ఐఏఎస్‌లను సాధారణ పరిశీలకులుగా ఎన్నికల కమిషన్ నియమించింది. కేంద్ర సాధారణ పరిశీలకులు అవినాష్ చంపావత్, ఐ.ఏ.ఎస్,కె.బాల సుబ్రహ్మణ్యం, ఐ.ఏ.ఎస్,పోలీస్ పరిశీలకులు వినీత్ ఖన్నా, ఐ.పి.ఎస్. లకు ఎలక్ట్రిసిటీ అతిథిగృహంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అర్.వి.కర్ణన్, ఎస్.పి.అపూర్వరావులు పుష్పగుచ్ఛం అందచేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లాలో చేపట్టిన ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ వారికి వివరించారు.ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు ఫిర్యాదులపై సంప్రదించవచ్చుఅసెంబ్లీ సాధారణ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు, ఫిర్యాదులు ఏవైన ఉన్నట్లైతే తెలియజేయాలని కేంద్ర సాధారణ పరిశీలకులు కె.బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. మునుగోడ్, నకిరేకల్ నియోజకవర్గాలకు సంబంధించి సాధారణ ఎన్నికల పరిశీలకులు కె.బాలసుబ్రహ్మణ్యం, ఐ.ఏఎస్.,మొబైల్ నంబర్ 8143880655,లైజన్ అధికారి కె.శ్రీనివాసులు నంబర్ 9948095101లో అందుబాటులో ఉంటారు. మిర్యాలగూడ,నల్గొండ నియోజకవర్గాలకు సంబంధించి సాధారణ పరిశీలకులు అవినాష్ చంపావత్, ఐ.ఏ.ఎస్.,మొబైల్ నంబర్ 8143550654, లైజన్ అధికారి యాకూబ్‌అలీ నంబర్ 7036771554లో, దేవరకొండ,నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి సాధారణ పరిశీలకులు అర్.కన్నన్, ఐ ఎ.ఎస్.మొబైల్ నంబర్ 8712200653,లైజన్ అధికారి సయ్యద్ జిలానీ నంబర్ 8501061615లలో అందుబాటులో ఉంటారన్నారు. ఎవరైనా ఫిర్యాదు చేయదలచిన వారు స్వయంగాగాని లేదా ఫోన్ ద్వారా గాని ఫిర్యాదులు చేయవచ్చని వారు తెలిపారు.

## కాంగ్రెస్ బిఆర్ఎస్ రెండు ఒకటే

### కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్




**కోదాడ రూరల్ ప్రభాతవార్త :** కోదాడ నియోజకవర్గంలో గెలిచిన తర్వాత కాంగ్రెస్ నాయకులు స్థానికంగా ఉండరు. టీఆర్ఎస్ ప్రత్యామ్నాయ పార్టీ బిజెపి ఒకటే అని కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణ పెరిక హాస్టల్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిసర ప్రాంతాల్లో అనేక సిమెంట్ ఫ్యాక్టరీలు ఉన్న స్థానికులు ఉద్యోగ అవకాశాలు లేవని కల్పించలేదని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తామని తద్వారా అనేకమంది నిరుద్యోగులకు ఉద్యోగ భృతి కల్పించేందుకు ఉపయోగపడుతుందని ఆయన హామీ ఇచ్చారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీ హామీలను నిలబెట్టుకోవడం లేదని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. దేశవ్యాప్తంగా కరోనా విపత్కర పరిస్థితులలో దేశవ్యాప్తంగా అందరికీ ఉచితంగా కరోనా మందు అందించిన ఘనత బిజెపిది అని ఆయన అన్నారు. కోదాడ పట్టణంలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాట్లలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. అనంతరం ర్యాలీగా జనసేన పార్టీ నేత ఎన్డీఏ తరపున మేకల సతీష్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డిఐ ఎన్డీఏ అభ్యర్థి మేకల సతీష్ రెడ్డి, అసెంబ్లీ రాజు, కనగాల వెంకటరామయ్య, బొలిశెట్టి కృష్ణయ్య, నూనె సులోచన, కోటకొమ్ముల భాగ్యమ్మ, సాతులూరి హనుమంతురావు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 30పడకల ఆసుపత్రి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

### బాధితుల ధర్నా




**మర్రిగూడ,10నవంబర్,ప్రభాతవార్త :** రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ రాత్రివేళల్లో ఇక్కడ వైద్యం అందదని ,వెంటనే వెళ్లిపోవాలి, లేకుంటే పోలీసులకు ఫిర్యాదు చేస్తామని బెదిరించిన వైద్య సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మర్రిగూడ మండల కేంద్రానికి చెందిన గ్రామ పంచాయతీ 7వ వార్డు సభ్యులు పగడాల రఘుతోపాటు పలువురు యూత్ సభ్యులు జిల్లా సంబంధిత ఉన్నతాధికారులను కోరారు. శుక్రవారం మర్రిగూడ 30పడకల ప్రభుత్వ ఆసుపత్రిముందు బైఠాయించి వారు ధర్నా నిర్వహించారు.గురువారం రాత్రి తన కూతురు చెవిలో నొప్పి ఉందని అనడంతో ఆసుపత్రికి తీసుకెళితే ,ఈ రాత్రివేళల్లో ఇక్కడ వైద్యం అందదని హైద్రాబాద్‌కు తీసుకెళ్లమని నిర్లక్ష్య ధోరణితో డాక్టర్ శాలిని, నర్సు స్వప్న మాట్లాడారని బాధితుడు ఆరోపించారు.అంతేకాకుండా తమను ఫోటోలు తీసి బెదిరించారని ఫిర్యాదు చేస్తామని తక్షణం ఇక్కడి నుండి వెళ్లిపోవాలని అంటూ అక్కడినండి పంపించి వేశారని తెలిపారు. అత్యవసర సమయంలో ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చేవారిపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆసుపత్రి సిబ్బందిపై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ,రోగులకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలోయూత్ సభ్యులు నాగేష్, శ్రీశైలం, శంకర్ , జావిద్ వినోద్, శ్రీకాంత్, సందేశ్, తదితరులు పాల్గొన్నారు.